విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు

### తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరిక

**విశాఖపట్టణం,మే5 :** తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల




మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 • సంచిక : 113 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi బుధవారం 6 మే 2026 • పేజీలు : 8 • వెల 2/-

## ఐపిఎస్ విశాల్ గున్నికి హైకోర్టు షాక్

- క్యాట్ ఉత్తర్వులపై స్టే విధిస్తూ ఆదేశం
- తదుపరి విచారణ ఆగస్ట్ 29కి వాయిదా

**అమరావతి,మే5 చట్టం న్యూస్:** ఐపీఎస్ అధికారి విశాల్ గున్నికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాక్ ఇచ్చింది. క్యాట్ ఉత్తర్వులపై స్టే విధించింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. సినీ నటి కాదంబరి జత్వాని అక్రమ అరెస్ట్, అధికార దుర్వినియోగం కేసులో విశాల్ గున్నిని ప్రభుత్వం సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ అంశంపై విశాల్ గున్ని క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే విశాల్ గున్ని సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేసి ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకుని పోస్టింగ్ ఇవ్వాలని గత ఏడాది ఆగస్టు 28వ తేదీన క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాట్ ఉత్తర్వులను రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ హైకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. డీజీపీ, సీఎస్ తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సస్పెన్షన్ కాల పరిమితి ముగియక ముందే ఉత్తర్వులను క్యాట్ రద్దు చేసిందని, దాని కారణంగా విచారణ ముందుకు వెళ్లలేదని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. ఇక, విశాల్ గున్ని తరుఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపించారు. ఇరు వర్గల వాదనలు విన్న అనంతరం క్యాట్ ఉత్తర్వులపై స్టే విధిస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. కేసుపై లోతైన విచారణ అవసరమని అభిప్రాయపడింది. తదుపరి విచారణను ఆగస్టు 29వ తేదీకి వాయిదా వేసింది.

## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

### జనాదేశాశ్‌ను చోరీచేసిన బిజెపి

### మరోమారు రాహుల్ విమర్శలు




న్యూఢిల్లీ,మే5 **చట్టం న్యూస్:** బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను

మిగతా 2వ పేజీలో..

## టెన్త్‌లో సత్తా చాటిన అనాథ బాలుడు

### విద్యార్థి పవన్‌ను అభినందిస్తూ డిప్యూటి సిఎం పోస్ట్

**అమరావతి,మే5 చట్టం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'భగవంతుని పిల్లలు పేరుతో తల్లిదండ్రులు లేని పిల్లలను కొంతమందిని ఎంపిక చేసి, వారికి తన జీతం నుంచి ప్రతి నెలా రూ. 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నారు. పవన్ ఆర్థిక సాయం అందిస్తున్న ఓ బాలుడు పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటాడు. ఏకంగా 555 మార్కులు సాధించాడు. యు. కొత్తపల్లి మండలం, కొత్త ఇసుకపల్లి గ్రామానికి చెందిన ఆకుల పవన్ కుమార్ 555 మార్కులు సాధించాడు. పవన్ కుమార్ పదో తరగతి పరీక్షల్లో 555 మార్కులు సాధించటంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తరపున ఏపీ డిప్యూటీ సీఎంఓ అభినందనలు తెలియజేసింది. ఈ మేరకు

మిగతా 2వ పేజీలో..

## రవీంద్రుని జయంతి రోజు ప్రమాణస్వీకారం

- కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై బిజెపి స్పష్టత
- సిఎం అభ్యర్థిని ఎంపికచేయనున్న అధిష్టానం

**కోల్‌కతా,మే5 చట్టం న్యూస్:** పశ్చిమబెంగాల్‌లో మే 9న భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య వెల్లడించారు. నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ రోజున నూతన సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. ఠాగూర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఒక కొత్త ఆరంభానికి నాంది పలకడానికి ఈ తేదీని నిర్ణయించామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన పనులు చేస్తున్నామన్నారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. బెంగాల్ ఎన్నికల ఫలితాల అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ ఉన్నతాధికారులు.. ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్‌కు అందజేయ నున్నారు. బుధవారం ఈ అధికారిక పత్రాలను సీఈసీ.. గవర్నర్ ఆర్.ఎన్.రవికి ఇస్తారు. అనంతరం ఆయన రాజీనామా సమర్పించాల్సిందిగా ముఖ్యమంత్రి మమతా

మిగతా 2వ పేజీలో..

## భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం

### జలధార - జల హారతి కార్యక్రమంపై మంత్రి

నంద్యాల,మే5 **చట్టం న్యూస్:**రాష్ట్రంలో భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు జలధార - జల హారతి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పనిచేస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. హనుమంత గుండం చెరువు నుంచి దాదాపు 23 కిలోమీటర్లు కాలువ పొడవున ఉన్న 5 చెరువుల్లో, వాగులు, వంకల్లో మట్టి పూడికతీత పనులను సొంత నిధులతో చేపట్టామని అన్నారు. 3 మీటర్లలోపు భూగర్భ జలాలు వచ్చేలా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. భూగర్భ జలాలు పెరిగితే రైతులంతా తమ బోర్ల ద్వారా పంటలను సాగు చేసుకునే వీలుంటుందని బీసీ జనార్దన్ వెల్లడించారు. 23 కిలోమీటర్ల కాల్వ పొడవున జంగిల్ క్లియరెన్స్ పనులతో పాటు ఐదు చెరువుల్లో మట్టి పూడికతీత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. చెరువులు, కాలువల్లో పూడికతీత

మిగతా 2వ పేజీలో..



## బెంగాల్లో నేను ఓడిపోలేదు... రాజీనామా చేయను

- బిజెపి కుట్రలతో గెలిచింది.. తొత్తుగా మారిన ఎన్నికల సంఘం
- ప్రధాన విలన్ ఎన్నికల కమిషనర్ ..మమతా బెనర్జీ వ్యాఖ్యలు



కోల్‌కతా,మే5(ఆర్ఎన్ఎ): పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. లోక్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారంనాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..ఇసి, బిజెపిలపై ఘాటు విమర్శలు చేశారు. బిజెపి కనుసన్నల్లో ఇసి పనిచేసిందన్నారు. అమిత్ షా, ప్రధాని మోడీలు కలిసి కటు÷-రలు చేశారని మండిపట్టారు. 'ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీ చేశారు' అని మమత ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పోలింగ్ ముగిసిన తర్వాత కూడా 80 నుంచి 90 శాతం కంటే ఎక్కువ బ్యాటరీని కలిగి ఉండటం ఏమిటని ప్రశ్నించారు. పోలింగ్‌కు రెండ్రోజుల ముందే అధికారులు తమ పార్టీపై దాడులు, కార్యకర్తల అరెస్టులు చేశారని అన్నారు. భవనీపూర్‌లో ఉద్దేశపూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి

మిగతా 2వ పేజీలో..

# బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

### అమిత్ షా, జెపి నడ్డాలకు పార్టీ బాధ్యతలు

**న్యూఢిల్లీ,మే5 చట్టం న్యూస్:** పశ్చిమ బెంగాల్, అసోంలలో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అక్కడ ప్రభుత్వాల ఏర్పాటుకు బిజెపి రంగం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది. బెంగాల్ సీఎం ఎవరూ అనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బీజేపీ అధిష్టానం నియమించింది . అలాగే, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీని సహ పరిశీలకుడిగా నియమించింది. అమిత్ షా, మోహన్ చరణ్ ఆధ్వర్యంలో బెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, అగ్రనేతలు సమావేశమవుతారు. బెంగాల్ బీజేపీ లెజిస్లేటివ్ నేతను ఎన్నుకుంటారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోవడం, కొత్త ప్రభుత్వ ఏర్పాటును షా, మోహన్ పర్యవేక్షిస్తారు. బెంగాల్‌లో ఈ నెల 9న కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 207 సీట్లు గెలుచుకుంది. మరోవైపు అసోంకు సంబంధించి ప్రభుత్వ ఏర్పాటుకోసం కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర మంత్రి,



బీజేపీ మాజీ జాతీయాధ్యక్షుడు జేపీ నద్దాను బీజేపీ నియమించింది. నద్దాతోపాటు సహపరిశీలకుడిగా హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైని వ్యవహరిస్తారు. వీరు ఇద్దరూ అసోంలో బీజేపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఎన్నికను పర్యవేక్షిస్తారు. అసోంలో బీజేపీ కూటమి 82 సీట్లు గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తొలిసారి అధికారం చేపట్టబోతుంది. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఆసక్తి నెలకొంది. బీజేపీ అధిష్టానం ఎవరిని నియమిస్తుందో చూడాలి. ప్రస్తుతానికి సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అసోంలో ఇప్పటికే బీజేపీ నుంచి సీఎంగా ఉన్న హిమంత బిశ్వ శర్మ అదే పదవిలో కొనసాగుతారు.

## విశాఖ రైల్వే జోన్ గెజిట్ విడుదల

### రాయగడ కేంద్రంగా ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఏర్పాటు

### రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ

**విశాఖపట్టణం,మే5 చట్టం న్యూస్:** విశాఖపట్టణం కేంద్రంగా కొత్త రైల్వేజోన్ గెజిట్‌ను కేంద్ర రైల్వే బోర్డు అధికారికంగా విడుదల చేసింది. జూన్ 1, 2026 నుంచి దక్షిణ కోస్తా రైల్వేను అధికారికంగా ప్రారంభించనుంది. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో రాయగడ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటైంది. వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖపట్టణం, రాయగడ డివిజన్లుగా మార్పు చేసింది. దక్షిణ కోస్తా, ఈస్ట్ కోస్ట్, దక్షిణ మధ్య రైల్వేల పరిధిలో కీలక మార్పులు చేసింది. పాత వాల్తేరు డివిజన్‌లోని విశాఖ నగరం సహా పరిసర ప్రాంతాలు ఇకపై విశాఖపట్టణం డివిజన్‌గా మార్చింది. రాయగడ కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వే కింద పనిచేస్తుందని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. దక్షిణ

మిగతా 2వ పేజీలో..

## తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

- 7న ప్రమాణం చేస్తామని ప్రకటించిన టివికె
- గవర్నర్‌కు లేఖ రాసిన టివికె చీఫ్ విజయ్




**చెన్నై,మే5 చట్టం న్యూస్:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది. పార్టీ అధినేత విజయ్ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక

మిగతా 2వ పేజీలో..

## రైల్వేజోన్ ఏర్పాటుపై సిఎం చంద్రబాబు హర్షం

### చిరకాల స్వప్నం నెరవేరిందని ఎక్స్‌లో పోస్ట్

**అమరావతి,మే5 చట్టం న్యూస్:** విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని తెలిపారు. మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్‌ను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి

మిగతా 2వ పేజీలో..



## ఇద్దరు భారతీయ జర్నలిస్టులకు పులిట్జర్

న్యూఢిల్లీ,మే5 **చట్టం న్యూస్:** భారతీయ ఇలుస్ట్రేటర్ ఆనంద్ ఆర్కే, జర్నలిస్టు సుపర్ణ శర్మ.. 2026 పులిట్జర్ అవార్డును గెలుచుకున్నారు. ఇలుస్ట్రేటెడ్ రిపోర్టింగ్ అండ్ కామెంటరీ విభాగంలో వాళ్లు ఈ అవార్డు చేజిక్కించుకున్నారు. ట్రాప్డ్ అనే కథనం కోసం ఆ ఇద్దరు జర్నలిస్టులతో కలిసి నాటాలీ ఒబికో పియర్సన్ కూడా పనిచేశారు. ఈ ముగ్గురూ అవార్డును షేర్ చేసుకున్నారు. డిజిటల్ అరెస్టుకు చెందిన కథనాన్ని చాలా సునిశితంగా ప్రజెంట్ చేశారు. చాలా బలమైన విజువల్స్‌తో ఆ కథనాన్ని ప్రసారం చేశారు. దక్షిణాసియాలో సైబర్ నేరగాళ్ల ముఠా ఎలా పనిచేస్తుందన్న కోణంలో ట్రాప్డ్ కథనంలో చూపించారు. న్యూయార్క్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో పులిట్జర్ ప్రైజ్ విజేతలను ప్రకటించారు. ఆరితేరిన సైబర్ నేరగాళ్లు ఎలా ఓ భారతీయ న్యూరాలజిస్టును బోల్తా కొట్టిస్తారో ట్రాప్డ్ స్టోరీలో ప్రజెంట్ చేశారు. ఇన్వెస్టిగేట్ జర్నలిజం విధానంలో ఈ కథనం సాగుతుంది. కథనంలో ఎడిటోరియల్ గాఢత ఎక్కువగా ఉన్నట్లు పులిట్జర్ బోర్డు ప్రశంసించింది. ట్రాప్డ్ ప్రాజెక్టు కోసం ముంబై ఆర్టిస్టు ఆనంద్ ఆర్కే బొమ్మలను గీశారు. గ్రాఫిక్ స్టోరీటెల్లింగ్‌లో అతను మాస్టర్. గతంలో ఆయన 2021లో ఈస్నర్ అవార్డు గెలుచుకున్నారు. బ్లూ ఇన్ గ్రీన్ అనే గ్రాఫిక్ నవలకు ఆ అవార్డు వచ్చింది. ఇక జర్నలిస్టు సుపర్ణ శర్మ ఈ కథనానికి రిపోర్టింగ్ చేశారు. బ్లూమ్‌బర్గ్‌కు చెందిన టోక్యో రిపోర్టర్ నటాలీ ఒబికో పియర్సన్ కూడా ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్ చేశారు. అంతర్జాతీయ రిపోర్టింగ్ కేటగిరీలో మరో భారతీయ జర్నలిస్టు అనిరుద్ధ్ ఘోసల్ పులిట్జర్ ప్రైజ్ గెలిచారు. అమెరికా బోర్డర్ పెట్రోలింగ్ పోలీసులకు చెందిన నిఘా వ్యవస్థల టెక్నాలజీ గురించి ఇన్వెస్టిగేట్ చేశారు.

# బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

**మొదటి పేజీ తరువాయి..**

కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని ఈ సందర్భంగా రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య అనైక్యత పెరుగుతున్న నేపథ్యంలో.. అది బీజేపీకి వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలు దేశ ప్రజాస్వామ్య వినాశనానికి సంకేతాలుగా పరిగణించాల్సిన అవసరం ఉందని రాహుల్ హెచ్చరించారు. విపక్షాలు పరస్పర విభేదాలను తగ్గించి, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒకే వేదికపైకి రావాలని సూచించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

# టెన్త్‌లో సత్తా చాటిన అనాథ బాలుడు

**మొదటి పేజీ తరువాయి..**

మంగళవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'పిఠాపురం నియోజకవర్గం, యూ. కొత్తపల్లి మండలం, కొత్త ఇసుకపల్లి గ్రామానికి చెందిన ఆకుల పవన్ కుమార్ మొన్న విడుదలైన 10వ తరగతి పరీక్షల్లో 555 మార్కులు సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు. ప్రతీ నెల ఉప ముఖ్యమంత్రి జీతం నుంచి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందుకుంటున్న భగవంతుని పిల్లల్లో ఒకరైన పవన్ కుమార్ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాము' అని పేర్కొంది.

# రవీంద్రుని జయంతి రోజు ప్రమాణస్వీకారం

**మొదటి పేజీ తరువాయి..**

బెనర్జీని ఆహ్వానిస్తారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేవరకు మమత తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఇదిలావుంటే బెంగాల్‌లోని అసన్‌సోల్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా మూసిఉన్న దుర్గాదేవి ఆలయం సోమవారం తిరిగి తెరుచుకుంది. వివిధ వర్గాల మధ్య ఉద్రిక్తతలు, పరిపాలనాపరమైన ఆంక్షల వల్ల ఈ ఆలయం చాలాకాలంగా మూసేసి ఉంది. దుర్గా పూజ, లక్ష్మీ పూజ వంటి వేడుకల కోసం మాత్రమే దీనిని తెరిచేవారు. తాను గెలిస్తే ఆలయాన్ని తెరిపిస్తానని అసన్‌సోల్ ఉత్తర్ స్థానం నుంచి పోటీ చేసిన భాజపా ఎమ్మెల్యే కృష్ణేందు ముఖర్జీ ప్రజలకు వాగ్దానం చేశారు. చెప్పినట్లుగానే సోమవారం గెలిచిన వెంటనే ఆయన ఆలయాన్ని సందర్శించి పునఃప్రారంభించారు.

# బెంగాల్లో నేను ఓడిపోలేదు... రాజీనామా చేయను

**మొదటి పేజీ తరువాయి..**

బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని అన్నారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించారనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు.

ఈ మొత్తం ఉదంతంలో 'ఇండి' కూటమి తన వైపే ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తనతో మాట్లాడారని, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, హేమంత్ సోరెన్ తదితరులు ఫోను చేసి సపోర్ట్‌గా నిలిచారని చెప్పారు. 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు.

# రైల్వేజోన్ ఏర్పాటుపై సిఎం చంద్రబాబు హర్షం

**మొదటి పేజీ తరువాయి..**

అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు చెప్పారు. 2026, జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు. వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస - ఇచ్చాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర రవాణా రంగం ముఖచిత్రాన్ని మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటైన విశాఖపట్నం డివిజన్, రాయగడ డివిజన్‌ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఏపీ సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి.. ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ రైల్వే జోన్ ఏర్పాటు దోహద పడుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు రాష్ట్ర ప్రగతిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. కొత్త రైల్వేజోన్‌తో రైళ్ల సంఖ్య పెరిగి కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. రాయగడ డివిజన్ పరిధిలోకి కేకేలైన్ వెళ్లినా ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు

# విశాఖ రైల్వే జోన్ గెజిట్ విడుదల

**మొదటి పేజీ తరువాయి..**

కోస్తా రైల్వే పరిధి కొత్త జోన్ పరిధిలోకి గుంతకల్, గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం డివిజన్లను ఏర్పాటుచేసింది. ఇకపై సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉంటాయని తెలిపింది. ఖుర్దా రోడ్ డివిజన్‌లో గల 'ఇచ్ఛాపురం నుంచి పలాస' వరకు గల మార్గాన్ని విశాఖపట్టణం డివిజన్‌కు బదిలీ చేసింది. గుంతకల్ డివిజన్ నుంచి 'రాయచూర్ - వాడి సెక్షన్' సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ అయింది.

పగిడిపల్లి - విష్ణుపురం మార్గాన్ని.. గుంటూరు డివిజన్ నుంచి సికింద్రాబాద్ డివిజన్‌కు మార్పు చేసింది. కొండపల్లి - మోటుమర్రి మార్గాన్ని సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసింది. రాయగడ, విశాఖపట్టణం డివిజన్ల మధ్య సింగపూర్ రోడ్ - విజయనగరం కొత్త సరిహద్దు ఖరారు చేసింది. సౌత్ పోస్ట్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ల మధ్య స్పష్టమైన సరిహద్దు కిలోమీటర్లను గెజిట్‌లో రైల్వే బోర్డు వెల్లడించింది. ఈ మార్పులన్నీ జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్‌లో రైల్వే బోర్డు స్పష్టం చేసింది.

# భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి..**

కార్యక్రమంలో భాగంగా మట్టిని.. అవసరమైన రైతులు తీసుకువెళ్లే విధంగా వెసులుబాటు కల్పించనున్నట్లు చెప్పారు. మట్టిని తీసుకెళ్లే రైతులను ఇబ్బంది పెట్టకుండా అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వం జలహారతి - జలధార కార్యక్రమాన్ని ఒక యజ్ఞం మాదిరిగా చేస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ గోదామ్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్,మే5 : బాలాపూర్ పరిధిలోని కొత్తపేట గాలిబ్ కాలనీలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ప్లాస్టిక్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు ్గ÷ర్ సిబ్బందికి సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ రహితంగా చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

**ఆంధ్రప్రదేశ్ ఈగల్ ఐ జి ఆర్ కె రవికిష్ణ పిలుపు**

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 5 చట్టం ప్రతినిధి :** మాదకద్రవ్యాల వినియోగానికి (డ్రగ్స్) దూరంగా ఉండేలా యువత ఆత్మస్థైర్యాన్ని లేదా మానసిక స్థిరత్వాన్ని పెంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని తోటపల్లి హీల్ బాలల ఆశ్రమంలో నిర్వహించిన మాదకద్రవ్యాల దుర్వినియోగానికి (డ్రగ్స్) దూరంగా ఉండేలా ఆత్మస్థైర్యాన్ని లేదా మానసిక స్థిరత్వాన్ని పెంచుకోవడం" అనే అంశం పై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అమెరికాలో గత ఏడాది ఆకస్మికంగా మరణించిన రోహిత్ మండవ జ్ఞాపకార్థం ఆయన తాత మండవ వెంకటేశ్వర రావు నిర్మించిన రోహిత్ మండవ సెంటర్ ఫర్ కెరీర్ డవలప్మెంట్, కౌన్సిలింగ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ ను ఈ రోజు ప్రారంభించిన అనంతరం మొదటిగా ఈ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా దాత మండవ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అమెరికా లో ఏర్పాటు చేసిన రోహిత్ మండవ ఫౌండేషన్ ద్వారా టెక్సస్ యూనివర్సిటీ లో ప్రతీ సంవత్సరం మెరిట్ స్కాలర్షిప్ అందివ్వడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాక హీల్ సంస్థ ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలకు చెందిన ముగ్గురు దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళను ఐజి, ఎస్పీ, అడిషనల్ ఎస్పీ లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ కె. నగేష్ బాబు, అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ బాబు, నూజివీడు, ఆగిరిపల్లికి చెందిన పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




# ఆగిరిపల్లి శాఖ గ్రంథాలయంలో 8వ రోజు వేసవి విజ్ఞాన శిబిరం

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 5 చట్టం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యములో ఆగిరిపల్లి శాఖ గ్రంథాలయములో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరములో ఈరోజు విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగముగా విద్యార్థులకు పుస్తకాలు చదివించడము, కథలు చెప్పించడము, ఆటలు ఆడించడము జరిగినది. పిల్లలకు చదువుపై ఆశక్తి కలిగేలా సులభమైన పద్ధతిలో పాఠాలు బోధించారు. ఫోటోలో కనిపిస్తున్నట్లు విద్యార్థులు వార్తాపత్రికలు, పుస్తకాలు శ్రద్ధగా చదివి సారాంశం చెప్పడం నేర్చుకున్నారు. కొందరు విద్యార్థులు నిలబడి చదివి వినిపిస్తున్నారు. కథలు చెప్పడము, ఆటలు ఆడించడము ద్వారా విద్యార్థులలో ఊహాశక్తి, భాషా నైపుణ్యము, శారీరక మానసిక ఉల్లాసము, నైతిక విలువలు పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహముగా పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ వేసవి శిబిరం విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేసి, సెలవు రోజులను సద్వినియోగము చేసుకునేలా దోహదపడుతుందని గ్రంథాలయ సిబ్బంది తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరము 28-04-2026 నుండి 06-06-2026 వరకు ప్రతిరోజూ నిర్వహించబడుతుందని గ్రంథాలయ సిబ్బంది కుమార్ తెలిపారు .




# ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు

**మొదటి పేజీ తరువాయి..**

ద్రోణి కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు. క సోమవారం ప్రకాశం, పార్వతీపురం మన్యం, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి, పిడుగులు పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వేడి కూడా కొనసాగుతోంది. కృష్ణా జిల్లాలో 43.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, అనేక మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో కూడా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి నష్టం కలిగించింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల జిల్లాల్లో గణనీయమైన వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల 2 నుంచి 7 సెంటీమీటర్ల వరకు వర్షం పడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం కలగొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని గమనిస్తూ రైతులకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.

# తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

**మొదటి పేజీ తరువాయి..**

కావడంతో ఈనెల 7న కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్యంగా 108 స్థానాల్లో విజయం సాధించిన ప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేకపోయింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని వినిపిస్తోంది. వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో సంప్రదింపులు సాగించనున్నట్టు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్-5, వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయూఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కాగా, ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌కు విజయ్ మంగళవారంనాడు లేఖ రాసినట్టు తెలుస్తోంది. మెజారిటీ నిరూపించు కునేందుకు రెండు వారాలు గడువివ్వాలని ఆ లేఖలో కోరినట్టు సమాచారం. మరోవైపు, ఓటమి నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. దానిని గవర్నర్ వెంటనే ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు.

# ఐ వి వై పాఠశాల పదవ తరగతి కి చెందిన విద్యార్థి సెవెన్ సమ్మిట్‌లో ఒకటైన మౌంట్ కోసి యాస్కో అధిరోహణ

**చిన్న వయసు పెద్ద లక్ష్యం, డ్రగ్స్ కి వ్యతిరేకంగా ధైర్య యాత్ర ...Say No to Drugs**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 5 ,(చట్టం బ్యూరో) :** స్థానిక సీతారాంపూర్ లోని
ఐ వి వై ×వ్ ( CBSE) పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి లెంకల వివేకానంద రెడ్డి ప్రపంచంలోని ఏడు శిఖరాలలో రెండవదైన ఆస్ట్రేలియాలోని మౌంట్ కోసియస్కో ను విజయవంతంగా అధిరోహించాడు. గత సంవత్సరం కూడా ప్రపంచంలో ఏడు శిఖరాలలో ఒకటైన యూరప్ లోని మౌంట్ ఎల్బస్ 5642 మీటర్ల ఎత్తైన హిమంతో నిండి కప్పబడి ఉన్న శిఖరాన్ని కూడా అధిరోహించాడు . ఈ యాత్రను ఆయన "సెవన్ సమ్మిట్" లక్ష్యంతో చేపట్టగా, తన తండ్రి మహిపాల్ రెడ్డి ప్రోత్సాహం ఎంతో కీలక పాత్ర పోషించింది.

ఈ పర్వతారోహణ కేవలం ఒక సాహసం మాత్రమే కాకుండా, సమాజానికి ఒక శక్తివంతమైన సందేశం. "నో డ్రగ్స్" డ్రగ్స్ కి దూరంగా ఆరోగ్యానికి దగ్గరగా , డ్రగ్స్ వదిలేసి డ్రీమ్స్ పట్టుకో , మత్తు వద్దు మంచి భవిష్యత్తు కావాలి , అనే నినాదంతో, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యం.

"మాదకద్రవ్యాలు మీ ఆశయాలను కూల్చివేస్తే, పర్వతాలు మీ సంకల్పాన్ని నిర్మిస్తాయి" అనే సందేశంతో వివేకానంద తన ధైర్యాన్ని చాటిచెప్పాడు.

తన తదుపరి లక్ష్యంగా గ్రేట్ డివైడింగ్ రేంజ్ శిఖరాలను అధిరోహించాలని సంకల్పించిన ఆయన, "పట్టుదల ఉంటే ఏ పర్వతం ఎత్తైనది కాదు" అని నిరూపించాడు.

ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ గారు మాట్లాడుతూ, చిన్న వయసులోనే ఇంత గొప్ప విజయాన్ని సాధించిన వివేకానందను అభినందిస్తూ, అతని తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.



# పాలక వర్గ బాధ్యతల స్వీకరణ

**బోయిన్ పల్లి మండలం/ మే 5, ( చట్టం బ్యూరో )** రాష్ట్ర ప్రభుత్వం గత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన జీవో 597 ను ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్లు జీవో 199 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గతంలో రైతు సంఘాల సభ్యులతో ఎన్నికైన పాలకవర్గాల సభ్యులను సహకార సంఘం పాలక మండల కమిటీ సభ్యులుగా కొనసాగించాలని సూచించింది. ఈ మేరకు డిసిఒ ఆదేశాల మేరకు కోరేం ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ గా తీపి రెడ్డి కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి వారికి సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అనుపట్ల తిరుపతిరెడ్డి, ఉమ్మెంతుల లక్ష్మారెడ్డి,పులి హనుమాన్లు,మొగిలిపాలెం నర్సయ్య, పెండ్యాల కిష్టారెడ్డి,మల్లారపు రవి, జంగం నీరజ, మాజీ వార్డు మెంబర్ సామ రవీందర్ రెడ్డి, సెక్రటరీ దిలీప్, సిబ్బంది ఉన్నారు



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..






- మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టవద్దు..
- మిల్లర్లకు రైతుల నుంచి నష్టం జరిగితే ప్రభుత్వం భరిస్తుంది..
- రబీ ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్..

**జగిత్యాల, ఎండపల్లి, మే 5 చట్టం.:** జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ లత, జగిత్యాల జిల్లా అడిషనల్ ఎస్పీతో పాటు జిల్లాలోని చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్లు, రైస్ మిల్లర్లు, వివిధ శాఖల అధికారులు, ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఏడాది రబీ సీజన్లలో జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం దిగుబడులు వచ్చాయని అన్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇప్పటికే ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన కొన్ని షరతుల వలన కొనుగోలు జాప్యం జరిగిందని మంత్రి అడ్లూరి అన్నారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలులో, ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం తర్వాత రైతులను మిల్లర్ల వద్దకు వెళ్లి మాట్లాడమని చెప్పవద్దని అలాంటి పరిస్థితిని తీసుకురావద్దని మంత్రి అధికారులకు సూచించారు.

పశ్చిమబెంగాల్ ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత వల్ల మిల్లుల్లో ధాన్యం అన్ లోడ్ చేయడం ఇబ్బందిగా మారిందని మంత్రి తెలిపారు. హమాలీల కొరతను అధిగమించి ఎప్పటికప్పుడు ధాన్యం అన్ లోడ్ అయ్యే విధంగా మిల్లర్లు అదనంగా హమాలీ లను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే తూకం వేయాలని, రైతుల వద్ద అదనపు తుకం వేయడానికి అనుమతిచ్చే అవకాశం లేదని మంత్రి తెలిపారు. రైతుల వల్ల రైస్ మిల్లర్లకు ఎలాంటి నష్టం వచ్చిన ప్రభుత్వం తరపున సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఖరీఫ్ ధాన్యం విషయంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల జిల్లాకు లక్ష 80 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ ను తీసుకునే విధంగా తాను చొరవ తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మిల్లర్లకు గుర్తు చేశారు. ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించిన సమస్యల సైతం పరిష్కరించి తూకం వేసిన ధాన్యం వెంట వెంటనే మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు లో ఎక్కడైనా ఇబ్బందులు వస్తే పోలీసులు చొరవ తీసుకొని రైతులు రోడ్లమీదకి రాకుండా సమస్య పరిష్కారానికి పోలీసు శాఖ కృషి చేయాలని మంత్రి సూచించారు.

కొందరు వ్యక్తులు ధాన్యం కొనుగోలు పై రోడ్లు ఎక్కుతున్నారని రోడ్లు ఎక్కితే సమస్యలు పరిష్కారం కావాలని మంత్రి ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి అన్నారు. రోడ్లు ఎక్కి వేలాది మందిని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడంతో పాటు ప్రభుత్వాన్ని, అధికారులను, రైస్ మిల్లర్లను బద్నాం చేయాలని కొందరు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా సాగడానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి సూచించారు.

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 70 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వారం పది రోజుల్లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తామని తెలిపారు. రైస్ మిల్లర్లు హమాలీల సంఖ్యను పెంచి లారీలు వెంటవెంటనే అన్ లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఫ్రీజర్‌లో ప్రేమ... మనసును కదిలించిన కథ

- కోరికలు చంపుకున్న తల్లిదండ్రులు... మిగిలింది బాధే
- హృదయాన్ని హత్తుకున్న 'చెరిగిపోని చిరునామా'
- కుటుంబ బంధాలపై కఠిన ప్రశ్నలేస్తున్న నాటిక
- ఉయ్యూరు నాటిక పోటీల్లో హర్ష క్రియేషన్స్‌కి ద్వితీయ ఉత్తమ ప్రదర్శన
- 'చెరిగిపోని చిరునామా'కు ఉత్తమ నటి అవార్డు





**(ఉయ్యూరు – మే 5):** పరుచూరి రఘుబాబు పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాటిక పోటీల్లో హర్ష క్రియేషన్స్ బృందం ప్రదర్శించిన 'చెరిగిపోని చిరునామా' నాటిక ప్రేక్షకులను కంటతడి పెట్టించింది. ఈ నాటికకు ద్వితీయ ఉత్తమ ప్రదర్శన అవార్డుతో పాటు ఉత్తమ నటి పురస్కారం లభించింది.సామాన్య గృహిణి జీవితంలో నెరవేరని చిన్న కోరికల చుట్టూ కథ నడుస్తుంది. ఇంటికి ఎయిర్ కండీషనర్ అమర్చుకోవాలన్న ఆశ కలిగిన ఆ మహిళ, క్యాన్సర్ బారిన పడిన తర్వాత వేడి తట్టుకోలేక చల్లదనాన్ని కోరుకుంటుంది. అయితే ఆర్థిక ఇబ్బందులతో భర్త ఆమె కోరిక తీర్చలేకపోతాడు. ఆర్థికంగా స్తోమత ఉన్నప్పటికీ కొడుకు నిర్లక్ష్యం చూపడం కథలో ప్రధాన మలుపు.చివరకు ఆ కోరిక నెరవేరకుండానే ఆమె మరణిస్తుంది. ఆమెకు కనీసం చల్లదనం అందాలనే తపనతో భర్త మృతదేహాన్ని ఫ్రీజర్‌లో ఉంచడం హృదయాన్ని కలిచివేస్తుంది. తల్లిని చూడటానికి వచ్చిన కొడుకును రెండు రోజుల తర్వాత రమ్మని చెప్పే తండ్రి, తన భార్యకు కనీసం ఆ చల్లదనం అందాలనే ఆవేదన వ్యక్తం చేస్తాడు. మరుసటి రోజు కొడుకు వచ్చేలోపే తండ్రి కూడా ఆత్మహత్య చేసుకోవడం కథను విషాదాంతానికి చేర్చుతుంది.తల్లిదండ్రులు తమ జీవితకాలంలో అనేక కోరికలను త్యజించి పిల్లల కోసం బతుకుతారని, కానీ పిల్లలు ఎదిగిన తర్వాత కూడా వారి చిన్న చిన్న ఆశలను పట్టించుకోకపోతే తర్వాత పశ్చాత్తాపం తప్పదనే బలమైన సందేశాన్ని నాటిక అందిస్తుంది.ఈ నాటికలో సుబ్బారావుగా కత్తి సాంప్రసాద్, ధనుంజయరావుగా పూర్ణ సత్యం, రఘురాం పాత్రలో భాగ్యరాజా, సావిత్రిగా సోమిశెట్టి అమృత వర్షిని అద్భుతంగా నటించారు. సంగీతాన్ని ఎడ్ల సాయి తేజ అందించగా, రంగాలంకరణను రోహిత్ నిర్వహించారు.ఇప్పటికే అనేక పరిషత్తుల్లో ఈ నాటిక విజయవంతంగా ప్రదర్శింపబడి ప్రశంసలు అందుకుంది. అలాగే ఈటీవీ విన్లో 'ఆమె కథగా' కార్యక్రమంలో 'కథ సుధ'గా ప్రసారమవుతూ ప్రేక్షకాదరణ పొందుతోంది.

# నార్వల సుల్తాన్ పేట లో చైన్ స్నాచింగ్ కలకలం..!

### గ్రామస్తుల అప్రమత్తతతో దొంగ పట్టుబడి పోలీసులకు అప్పగింత..



**నార్పల,మే,5,(చట్టం) న్యూస్ :** నార్పల మండలం సుల్తాన్ పేట గ్రామంలో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది.మూడు రోజులుగా గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతూ ఇళ్లను గమనిస్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి చివరకు దొంగతనానికి పాల్పడటం స్థానికులను భయాందోళనకు గురి చేసింది.ఈ ఘటనలో గూగూడు మెయిన్ రోడ్డు సచివాలయం ఆవరణలో ఉన్న నంద్యాల నరసమ్మ అనే మహిళ ఇంటిలో ఒంటరిగా ఉందని గమనించి ఆమెకు అకస్మాత్తుగా దొంగ కత్తితో బెదిరించి ఆమె మెడలోని సుమారు మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోవడానికి ప్రయత్నించాడు.ఆమె గట్టిగా కేకలు వేయడంతో అప్రమత్తమైన గ్రామస్తులు వెంటనే స్పందించి దొంగను వెంబడించి పట్టుకున్నారు. అనంతరం అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.ప్రజల్లో పెరుగుతున్న ఆందోళన ఈ ఘటనతో గ్రామంలో భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వ్యక్తి మూడు రోజుల పాటు గ్రామంలో తిరుగుతూ గమనించినా గుర్తించలేక పోవడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులకు స్థానికులు విజ్ఞప్తి కోరుతూ..గ్రామాల్లో పగలు –రాత్రి పహారా పెంచాలని అనుమానాస్పద వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై అవగాహన కల్పించాలని,మహిళలు,వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.



# గంభీరావుపేటకు చేరుకున్న డిప్యూటీ సీఎం, మంత్రులు


### స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 5 ,(చట్టం బ్యూరో) :** జిల్లా పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు గంభీరావుపేట మండలకేంద్రానికి చేరుకోగా.. వారికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పుష్పగుచ్ఛం అందజేసి.. స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ పాల్గొన్నారు.



# ముగిసిన జనగణన సిబ్బంది శిక్షణ



**కొడిమ్యాల, మే 5 (చట్టం) :** మండలంలోని పూడూర్ హైస్కూల్ లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జనగణన-2027 సిబ్బంది శిక్షణ మంగళవారంతో పూర్తైంది. ఈ సందర్భంగా ఆర్పీలు జనాభా లెక్కల సేకరణ, ఇండ్లు, కుటుంబాల నమోదు, వివిధ అంశాలపై జనగణన సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. తహశీల్దార్ నరేష్ మాట్లాడుతూ..మే 11 నుండి జరిగే జనాభా లెక్కలలో భాగంగా ఇండ్ల, కుటుంబాల నమోదు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ మీకు కేటాయించిన గ్రామాలకు వెళ్లి జనాభా లెక్కల సేకరణకు సిద్ధం చేయాలని కోరారు. అనంతరం సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు తహశీల్దార్ ఐడి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వో గజేందర్, ఆర్పీలు శ్రీధర్, రాజేందర్, శంకర్, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుడా చైర్మన్ జన్మదిన వేడుకలు



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 5 ,(చట్టం బ్యూరో) ;** కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులుగుండ మల్లేశం ఆధ్వర్యంలో కరీంనగర్ "శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ" (రాఖణూ) చైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఎలగందుల ఉపాధి హామీ జు+ూ, వర్కర్ల సమక్షంలో కేక్ కటింగ్ మజ్జిక ప్యాకెట్స్ పంపిణీ చేశారు .ఇందులో భాగంగా, గ్రామ అధ్యక్షులు : అరె మల్లేశం గౌడ్ గౌరవ ఉపసర్పంచ్ గశ కంటి కుమార్, వార్డుసభ్యులు వంగ కొమురవెల్లి, గుండ మల్లేశం, గసకంటి రాజేందర్, జెట్టి సత్యనారాయణ, బోనాల రమ పర్శరాం, గ్రామ మహిళా అధ్యక్షురాలు గొట్టే రేణుక, స్వప్న కాంగ్రెస్ కార్యకర్తలు మంగళపల్లి శంకరయ్య, శ్రీరామ్ శ్రీనివాస్, నిమ్మల లక్ష్మణ్, ఈ రవేణి మహేందర్, బోనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గురైన కావడెద్దుల రైతుకు పరామర్శ.

### రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరిన మాజీ ఎం.పీ మాలోత్ కవిత



**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మే 05,(చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాడ్లపూసపల్లి గ్రామానికి చెందిన రైతు బిడ్డ బత్తుల సమ్మయ్య కడెద్లు మొన్న రాత్రి పిడుగుపాటుకు గురై మృత్యువాత పడగ వారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేసి అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి రావాల్సిన నష్ట పరిహారం అందేలా చూడాలని అధికారులను కోరారు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత వారి వెంట బీ.ఆర్ ఎస్ నాయకులు రావుల రవి చందర్ రెడ్డి ,సర్పంచ్ కందుకూరి ఉప్పలయ్య గొండ్ల యాదగిరి గొర్రె వెంకన్న పాలేరు దశరథం మల్లయ్య పటేరి సింహాద్రి దుర్గాల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక



**ఎండపల్లి, మే 05 చట్టం:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల పరిధిలోని నిరుద్యోగ ఎస్సీ యువతకు ఎస్సీ కార్పొరేషన్ పథకం కింద యూనిట్ల ఎంపిక కోసం మంగళవారం (మే 06) ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సీ కార్పొరేషన్ పథకం (2025-26 ఆర్థిక సంవత్సరం). ఓ బి బి ఎం ఎస్ ఆన్‌లైన్ ద్వారా మండల వ్యాప్తంగా 71 మంది దరఖాస్తు చేసుకున్నారు.మండల నిధుల ప్రకారం ప్రస్తుతం 21 యూనిట్లను కేటాయించడం జరిగిందని అయితే దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ మే 06వ తేదీ ఉదయం 11:00 గంటలకు ఎండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీఓ సూచించారు. అభ్యర్థులు తమ వెంట అవసరమైన ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను తెచ్చుకోవాలని కోరారు.

# ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !

దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పుడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్రం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవలు సద్దుమణగవు. ఒక్కొక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పాలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు.

భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్ధికే వినియోగించాలి. అప్పుడే బిజెపిని మరోమారు ప్రజలు నమ్ముతారు. అందుకు కఠినమైన నిర్ణయాలకు కూడా వెనకాడరాదు.

## కార్మికులు కార్మిక శాఖ గుర్తింపు కార్డులు పొందాలి



**రాయికల్ మే 5 చట్టం :** అసంఘటిత కార్మికులు తప్పని సరిగా తమ వివరాలు నమోదు చేసుకుని లేబర్ కార్డు పొందాలని, తద్వారా ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలని రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. రాయికల్ పురపాలిక కార్యాలయంలో మంగళవారం మెట్పల్లి కార్మిక శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో లేబర్ కార్డుల నమోదు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈనెల 10 వరకు మండల కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెట్పల్లి అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి కృష్ణ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాకేష్ నాయక్, పుర్రె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి ,మచ్చ శేఖర్, తోపరపు సురేష్, వేముల రాము తదితరులున్నారు.

## ఐఏఎస్ అహ్మద్ బాబుకు హైకోర్టులో చుక్కెదరు

### ఉద్యోగ సంఘాల పిటిషన్ కొట్టేసేందుకు తిరస్కరణ

అమరావతి,మే5 ఐఏఎస్ అధికారి అహ్మద్ బాబుకు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. ఉద్యోగుల సంఘం చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఆదేశించింది. ఐఏఎస్ అహ్మద్ అనర్హుడంటూ హైకోర్టులో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ కొనసాగుతుండగా.. పిటిషన్‌ను కొట్టివేయాలని అహ్మద్ బాబు అప్పీల్ చేసుకున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం పిటిషన్‌పై విచారణ జరిపి.. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఉద్యోగుల సంఘం ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గత కొన్ని రోజులుగా అహ్మద్ బాబుకు వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అన్ని కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయాల ముందు మధ్యాహ్న భోజన సమయంలో ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. చాలా మంది ఉద్యోగుల ప్రమోషన్లను అహ్మద్ తొక్కిపెడుతున్నారంటూ ఉద్యోగ సంఘాలు ఆరోపించాయి. దీనికి సంబంధించి సోమవారం అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశమై.. కోర్టు ఆదేశాలను పాటించాలని, ప్రమోషన్లపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తరుణంలో అహ్మద్ బాబు అప్పీల్‌కు వెళ్లడంతో హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖతో పాటు అహ్మద్ బాబు నిర్వహిస్తున్న శాఖల్లో ఏదీ సవ్యంగా లేనట్లు కనిపిస్తోందని సింగిల్ జడ్జి చేసిన అబ్జర్వేషన్ ను ధర్మాసనం పక్కనపెట్టింది. ఉద్యోగ సంఘం వినతిని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశిస్తూ.. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది.

# మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

- రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
- నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్



జనగామ,మే5(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# రాజధాని ప్రాంతంలో మౌళిక వసతులు

- రైతుల సమస్యలకు తొలి ప్రాధాన్యం
- త్రీమెన్ కమిటీ సమవేశంలో నిర్ణయం
- కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి

అమరావతి, మే5 : రాజధాని ప్రాంతంలో గ్రామీణ రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని తెలిపారు. మంత్రి నారాయణ, కమిషనర్‌లు, జాయింట్ కమిషనర్లు కూడా ఫీల్డ్ విజిట్‌లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం సీఆర్డీఏ కార్యాలయంలో త్రీమెన్ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అనివార్య కారణాలు, అసెంబ్లీ సమావేశాల కారణంగా త్రీమెన్ కమిటీ సమావేశం కొంత ఆలస్యం అయ్యిందని తెలిపారు. కొత్తగా సీఆర్డీఏ కమిషనర్‌గా విజయరామరాజు బాధ్యతలు స్వీకరించారన్నారు. నేడు జరిగిన సమావేశంలో రాజధాని గ్రామాల సమస్యలపై కీలకంగా చర్చించామని, ఎన్ఎస్పీ ప్రభావిత బాధితుల ఇళ్ల సమస్యలపై చర్చించినట్లు చెప్పారు. ఎఫ్ఎస్ఐ అంశాలపై కూడా సుదీర్ఘంగా మాట్లాడామన్నారు. మరో 2-3 వారాల్లో రెగ్యులర్ మీటింగ్‌లు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అంశాల వారీగా సమీక్ష చేయడంతో పాటు, పరిష్కారాలపై ఎప్పటికప్పుడు అప్డేట్లు ఇవ్వాలని అధికారులకు సూచించామని పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రాజధాని అమరావతిలో రైతుల సమస్యలపై త్రీమెన్ కమిటీ, అధికారులు కలిసి చర్చించామని మంత్రి నారాయణ తెలిపారు. రోడ్లు, డ్రైన్‌లు, వాటర్, పార్కులు వంటి వాటిపై చర్చించామన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కొత్తగా వచ్చారని.. ఆయన కూడా అన్ని గ్రామాలకు వెళ్లి, వారితో మాట్లాడితే క్లారిటీ వస్తుందని భావిస్తున్నారని తెలిపారు. గ్రామ గ్రామానికీ వెళ్తే ప్రజలు ఎక్కువగా వస్తారని.. సమస్యలు చెబుతారన్నారు. అప్పుడు అధికార యంత్రాంగానికి కూడా సమస్యలపై క్లారిటీ వస్తుందని మంత్రి నారాయణ వెల్లడించారు. పాలసీ ప్రకారమే అన్నీ అమలవుతాయని, ఎవరికీ మినహాయింపులు ఉండవని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఆర్ ఫైవ్ జోన్‌ను వెనక్కి తీసుకున్నామని అన్నారు. అన్ని జోన్లలోనూ పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఎక్కడా ఆలస్యం అనే మాటే లేదని మంత్రి తెలిపారు. హైటెన్షన్ వైర్ల రీ రూటింగ్.. శాఖమూరు పార్కు వరకు జరుగుతోందన్నారు. అక్కడి నుంచి ఎక్స్‌టెన్షన్.. రెండో దశ ల్యాండ్ పూలింగ్ తరువాత జరుగుతుందని చెప్పారు. రైతులకు కౌలు పెంపు విషయంలో ప్రభుత్వ నిర్ణయంపై చర్చించామన్నారు. రెండో దశలో కూడా ల్యాండ్ పూలింగ్‌కు రైతులు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ నెలాఖరకు 60? భూ సమీకరణ పూర్తయ్యే అవకాశం ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

--------

# అంగన్వాడి కేంద్రాలలో పోషకాహార పంపిణీ





**రాయికల్ మే 5 చట్టం :** మండలంలోని రాయికల్, ఇటిక్యాల, రామారావు పల్లె అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం వేసవి సెలవుల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కలిగించి వారికి 25 రోజులకు ఇంటికి సరుకులు బియ్యము పప్పు నూనె గుడ్లు, పాలు బాలామృతము బాలామృతం ప్లస్సు మురుకులు ఇంటికి ఇవ్వడము జరిగింది. అనంతరం సిడిపిఓ జయప్రద తల్లులకు ఎండలు బాగా ఉన్నందున పిల్లలు, తల్లులు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఎక్కువసార్లు పానీయాలు వాటరు కొబ్బరి నీళ్లు తాగించవలెనని, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామారావు పల్లె సర్పంచ్ రాజేందర్, సూపర్వైజర్స్ మమత, అనూహ్య, అంగన్వాడి టీచర్స్ , ఎ .సుజాత,అనురాధ, రమ్య,జు. సుజాత, ఆయమ్మలు, గర్భవతులు బాలింతలు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## దైనందిక జీవితంలో వ్యాయామం తప్పనిసరిలి -మేయర్

### కరీంనగర్ ప్రోమో రన్ గోడపత్రిక ఆవిష్కరించిన - మేయర్ ;




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 5 ,( చట్టం బ్యూరో ) :** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ రన్నర్స్ మరియు సైక్లింగ్ అసోసియేషన్ వారి సహకారంతో మే 10న జరిగే ప్రోమో రన్ వాల్ పోస్టర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఉత్సాహవంతులైన యువతి, యువకులు పాల్గొనాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యాయామం రన్నింగ్ ,చేయాలన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ ( ఖ=జూ) అధ్యక్షులు పసుల మహేష్ గారు మాట్లాడుతూ నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని ఇప్పటికే డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఆసక్తి గల అభ్యర్థులు ప్రతినిత్యం వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నవారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారతాన్ పరుగు తెలియజేయుటకు ,ప్రోత్సాహ పరిచేందుకే 10న రన్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇది గ్రామీణ క్రీడాకారులకు గొప్ప అవకాశం అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి కరీంనగర్ రన్ ఇన్చార్జ్ ఆదిత్య దేవి సభ్యులు ,నునిగని రాజు ,సోమ శేఖర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## అన్నిరకాల దౌర్జన్యాలు చేశారు

### తనపై కూడా దాడికి తెగబడ్డారు
### ఫేస్‌బుక్ పేజీలో మమత ఫోన్‌కాల్ ఆడియో

**కోల్‌కతా,మే5** : కౌంటింగ్ సెంటర్‌లో తనపై దాడి జరిగినట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీతో ఫోన్‌కాల్‌లో ఆమె ఈ ఆరోపణలు చేశారు. మమతా బెనర్జీ మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియోను ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తన ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేశారు. కౌంటింగ్ వద్ద ప్రవర్తన సరిగా లేదని, తుది రౌండ్ల సమయంలో అక్రమాలు జరిగినట్లు మమతా బెనర్జీ తన ఫోన్ కాల్‌లో పేర్కొన్నారు. భబానీపూర్‌లో తుది రౌండ్ల కౌంటింగ్ మా ప్రాంతానివని, ఆ సమయంలో కొందరు గుండాలు కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించారని, నన్ను కొట్టారని, సీఆర్పీఎఫ్ సహాయంతో మా ఏజెంట్లను తోసేశారని మమతా బెనర్జీ ఆ ఫోన్‌కాల్‌లో ఆరోపించారు. కీలక సమయంలో కౌంటింగ్ హాల్‌లోకి తనను ఎంట్రీ కానివ్వ లేదన్నారు. భబానీపూర్‌లో కౌంటింగ్ పక్రియ థ్రిల్లింగ్‌గా సాగింది. 20 రౌండ్ల కౌంటింగ్‌లో కొన్ని సమయాల్లో అటూ ఇటూ వెళ్లింది. ఆరంభంలో మమతా బెనర్జీ రెండు వేల ఓట్ల మెజారిటీతో ఉన్నారు. ఏడో రౌండ్ సమయానికి ఆమె 17 వేల ఓట్లు ఆధిక్యంలోకి వెళ్లారు. ఇక ఆ సమయంలో టీఎంసీ మద్దతుదారులు దాదాపు సంబరాలు చేసుకున్నారు. ఇక తర్వాత ఫలితాల్లో మార్పు మొదలైంది. 14వ రౌండ్ ముగిసే వరకు మమతా బెనర్జీ ఆధిక్యం నాలుగు వేలకు పడిపోయింది. కొన్ని రౌండ్ల తేడాలోనే నాటకీయంగా బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఆధిక్యంలోకి వెళ్లారు. ఆ తర్వాత ఆయన 15,105 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. దీంతో దీదీకి షాక్ ఇచ్చాడు సువేంధు. 16వ రౌండ్ వరకు తానే లీడింగ్‌లో ఉన్నట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. కానీ తమ పార్టీకి చెందిన కౌంటింగ్ ఏజెంట్లను తొలగించిన తర్వాత మార్పు మొదలైనట్లు ఆమె ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను సరైన సీలింగ్ లేకుండానే స్ట్రాంగ్‌రూమ్ లకు తరలించారని, తుది రౌండ్ల కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ హాల్‌లో టీఎంసీ ప్రతినిధులు లేరని ఆమె పేర్కొన్నారు. చిత్రహింసకు గురిచేసినట్లు మమతా బెనర్జీ ఆరోపించారు. కేంద్రం, బీజేపీ ఆదేశాల ప్రకారమే ఎన్నికల సంఘం, సీఆర్పీఎఫ్, స్థానిక ఎన్నికల అధికారులు వ్యవహరించినట్లు మమతా బెనర్జీ విమర్శించారు. ఓటర్ రోల్స్‌లోనూ అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. బలవంతంగా ఓట్లను చోరీ చేశారన్నారు. అన్ని ఆధారాలను డాక్యుమెంట్ చేశామని, వాటిని కోర్టులో సమర్పించనున్నట్లు తెలిపారు.ఇది బీజేపీ విజయం కాదు, అనైతిక గేమ్ అన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా ఎన్నికల్లో ఆ పార్టీకి కేవలం 81 సీట్లు మాత్రమే వచ్చాయని తేలింది. బీజేపీ 206 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేసింది. అయితే భవానీపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీఎం మమతా బెనర్జీ అనూహ్య రీతిలో ఓటమి పాలయ్యారు.ఈ నేపథ్యంలో ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా తీర్పును చోరీ చేశారని ఆమె అన్నారు. అనైతిక రీతిలో తనను ఓడించినట్లు ఆమె చెప్పారు. అయితే

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

- ప్రధాని మోడీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి
- రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోవాలి
- పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా చేసి రైతులు అదనపు ఆదాయం పొందాలి
- ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుంది
- గంభీరావుపేటలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో శంకుస్థాపన





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 5 ,(చట్టం బ్యూరో):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి చేశారు.

సిరిసిల్లా జిల్లా గంభీరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ తో కలిసి భూమి పూజ చేశారు.

అలాగే సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గం లోని 11 ప్రాంతాలలో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కేవీ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు.

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరారు.

తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీస్రా) ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం మొత్తం తీసుకోవాలని కోరారు. రైతులకు ఆనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు.

వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏూ×) పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు.

మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించినప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర (మీస్రా) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, డీఎస్పీ నాగేంద్రాచారి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచ్ మల్లుగారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి నియోజకవర్గంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ధర్మపురి నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారి హెచ్ ఓ అర్చన,**






**వెల్గటూర్, మే 5 (చట్టం) :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన మరియు పంటల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా రైతులకు ఉపయోగపడే విధంగా ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు విస్తరణ మరియు ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

05-05-2026 న ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ప్రత్యేకంగా రైతులకు శిక్షణ మరియు అవగాహన కల్పించబడింది.

ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గం ఉధ్యాన శాఖ అధికారి హెచ్, ఓ, అర్చన, మాట్లాడుతూ, రైతులు సంప్రదాయ పంటలతో పాటు అధిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటలు మరియు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే నీటి వినియోగం, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. కార్యక్రమానికి హాజరైన రైతులు తమ సందేహాలను వ్యక్తపరచగా, అధికారులు వాటికి సమాధానాలు ఇచ్చి, భవిష్యత్‌లో ఆదాయం పెంచుకునే మార్గాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో అవగాహన పెరిగి, ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంబించేందుకు ఆసక్తి పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి గ్రంథాలయ చెర్మన్ సంగనబట్ల దినేష్, మునిస్పల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, అభ్యుదయ రైతు సొల్లా భీమయ్య,పొలాస శాస్రవేత్త స్వాతి, నియోజక వర్గ స్థాయి ఏ,వో లు, ఏ ఈ ఓ లు, ఆయిల్ పామ్ ప్రతినిధులు. ఆదర్శ రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు




**రాయికల్ మే 5 చట్టం :** మండలంలోని తాట్లవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చెట్లపెల్లి తులసిరాజు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారుపాక నారాయణ, ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్,రాజేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ రామారావు ఆశయ సాధనం కోసం కృషి చేస్తాం!



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/05/కేసముద్రం :** అరుణోదయ రామారావు అమరత్వ స్ఫూర్తితో, సామాజిక మార్పు కోసం, రామారావు ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు బట్టు నాగేశ్వరరావు తెలిపారు. రామారావు 7వ వర్ధంతి సందర్భంగా కేసముద్రం మార్కెటింగ్ యార్డ్ లో అరుణోదయ ఆధ్వర్యంలో కామ్రేడ్ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యర జిల్లా నాయకులు బట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ. రాళ్లను కరిగించే రాగం తీసి రాజ్యాన్ని కబళించే గానం చేసి బతకంతా పాటతో పయనం చేసిన వర్గ పోరాటాన్ని మదినిండా తలచి పచ్చని అడివమ్మ గాయాలను, నెత్తురు పోసిన యాగాలను గానం చేసిన రామారావు అన్నకు జోహార్లు తెలియజేశారు.

సందర్భంగా జరిగిన సభకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి కేసముద్రం సబ్ డివిజన్ నాయకులు బట్ట మేకల రాజు అధ్యక్షతన నాయకులు బొమ్మగాని వెంకన్న మాట్లాడుతూ ప్రజల కష్టాల నుండి పురుడు పోసుకున్న ప్రజా కళలు, శ్రమ దోపిడీ లేని సమాజం కోసం సాధనంగా ఉంటామని ఆయన అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా కళాకారుల గొంతుకలను నొక్కుతూ నిర్బంధిస్తుందని, ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ ఎన్నికల వాగ్దానాలు విస్మరించారని, ఏటా రెండు కోట్ల కొలువులు, బ్లాక్ మనీ వెలికి తీసి జందన్ ఖాతాలో 15 లక్షల రూపాయల జామ, బేటి బచావో బేటి పడావో, ప్రభుత్వ రంగ సంస్థల, రైతు సంక్షేమం అనేక వాగ్దానాలు నీటిమూటలుగా మారాయని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని లౌకిక విధానాలను, ప్రజాస్వామ్య విలువలను మోడీ సర్కార్ పాతర వేస్తుందని, ప్రశ్నించే గొంతులను నిర్బంధిస్తుందని ఆయన అన్నారు. కళ కళకోసం కాదు ప్రజల కోసం అని మహత్తర లక్ష్యం కోసం రామారావు తమ జీవితాన్ని ప్రజా జీవితంగా మలుచుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు నాయకులు కాసు సూరయ్య, శ్రీనివాస్ రెడ్డి, చిట్లా సంజీవ, ఆదినారాయణ, లింగయ్య, కోడి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# శరీరక మరియు మానసిక పటుత్వమునకు క్రీడలు దోహదపడతాయి



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 5 చట్టం ప్రతినిధి :** విద్యార్థులు, విద్య, వ్యాయామంతో పాటు వివిధ క్రీడలను, ఆటలను అభ్యాసనం చేయడం ద్వారా శారీరక మరియు మానసిక ధ్రుడత్వము పొందుకోవచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ - సిబిఎస్ఈ రీజినల్ డైరెక్టర్ రమేష్ పి మీనన్ అన్నారు. హీల్ స్కూల్ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హీల్ సంస్థ ఆ ద. ్ వ ం ్ య ం లో తూర్పుగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన ముగ్గురికి కృత్రిమ కాళ్ళను అందచేశారు. ఈ కార్యక్రమంలో హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, హీల్ ప్రిన్సిపాల్ కవిత, అకాడమిక్ డైరెక్టర్ యు. మణి, వైస్ ప్రిన్సిపాల్ ఎం. హరీష్, స్పోర్ట్స్ డీన్ సుధాకర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# సత్యసాయి కార్మికులు సమ్మె



**నార్పల మే 5, (చట్టం) న్యూస్ :** నార్పల మండలంబి పప్పూరు సత్యసాయి మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు సోమవారం అర్ధరాత్రి నుండి సమ్మె చేపట్టారు. నీటి పథకం ముందు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు కార్మికులకు గత ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, నీటి పథకానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని, జిల్లా పరిషత్ లో పథకాన్ని విలీనం చేయడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో పలుమార్లు కార్మిక సంఘాల నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించలేదన్నారు దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె చేపట్టినట్లు కార్మిక సంఘం నాయకులు తెలిపారు ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శంకరాశీజనేయులు, లింగానాయుడు, చంద్రమోహన్, పుల్లనాయుడు, అంకన్న,హనుమంతు, గంగాధర,ఈశ్వరయ్య,బాల చంద్ర రెడ్డి, శివశంకర్,శరత్ బాబు,పలువురు సత్యసాయి కార్మికులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్క ఓటుతో మాజీమంత్రి ఓటమి

## టివికె చేతిలో ఒక్క ఓటుతో ఓడిన పెరియకరుప్పన్

చెన్నై,మే5 : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సృష్టించిన ప్రభంజనంలో పలువురు చిత్తయ్యారు. విజయ్ నేతృత్వంలోని ఆ పార్టీ 108 సీట్లు సాధించి.. అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా అవతరలించింది. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ వేవ్‌లో డీఎంకే నేతలు చెల్లాచెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్ అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. ఆయన కేవలఅం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు. తిరుప్పత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపథి పోటీ చేశారు. అయితే తాజా ఫలితాల్లో టీవీకే నేతకు 83, 375 ఓట్లు పోలయ్యాయి. ఇక రెండవ స్థానంలో పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పడ్డాయి. చాలా ఆసక్తికరంగా ఈ రేస్ కొనసాగింది. చివరి రౌండ్ వరకు పోటీ నువ్వానేనా అన్నట్లుగా సాగింది. చివరి రౌండ్ కన్నా ముందు రౌండ్‌లో 30 ఓట్ల ఆధిక్యంలో డీఎంకే నేత పెరియకరుప్పన్ ఉన్నారు. కానీ అనూహ్యమైన రీతిలో మాజీ మంత్రికి షాక్ తగిలింది. చివరి రౌండ్‌లో టీవీకే నేత సీనివాస సేతుపథ పుంజుకుని విజయాన్ని నమోదు చేశారు.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### భక్తి గేయం



దేవుని ప్రేమయే మనకు జీవనాధారం
దేవుని నమ్మిన వారికి ఉండదింక భయం
మనిషి జీవితం అనుక్షణం
పోరాట్టలకు నిలయం
ఇంతేరా ఈ జీవిత సత్యం తెలుసుకోరా ఈ నిజం

దేవుని ప్రేమయే

జన్మతో అమ్మప్రేమ మొదలగును
ఆపైన కన్నతండ్రి మనకై కష్టములను ఎదుర్కొను
తోబుట్టువుల ప్రేమకోసం ఆరాటం
జీవితమే ఒక బొమ్మలాట యని తెలుసుకోవోయి

దేవుని ప్రేమయే

కరుణ జాలి దయ నీ హృదయంలో నిలుపుకో
అందరినీ ఆదరించే అలవాటు నీవు చేసుకో
ప్రేమతోడ దేనినైనా సాధించవచ్చని తెలుసుకో
బతుకును ప్రేమతో నందనవనంగా మార్చుకో

దేవుని ప్రేమయే

జీవితమే ఓ వింత బొమ్మలాట
బతుకే ఒక నాటకరంగమేగా
పాత్రదారులం మనమంతా
సూత్రదారుడు ఆ భగవంతుడు

దేవుని ప్రేమయే

వచ్చేటప్పుడు ఏమీ తేలేదుగా
పోయేటప్పుడు వెంటేమిరాదు
ప్రేమతోను జీవిస్తేనే మంచిది
అందరి ప్రేమను పొందుము

దేవుని ప్రేమయే

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## చట్టం సాహితీ లోకం
95814 19999

### మైనార్టీల్లారా! ఏకంకండి!!



ఎన్నాళ్ళీ బానిస బతుకులు
ఎన్నేళ్ల ఈ వెట్టి చాకిరి

మనిషిని మనిషిగా చూడని
ఈ సమాజంలో మనిషిగా

మనం బ్రతకాలంటే
ఉన్నత చదువులు చదవాలి

ఉద్యోగాలు చేస్తూ
ఆర్థిక అసమానతలుదాటాలి

మేధా సంపత్తిని పెంచుకోవాలి
మనం మేధావులుగా ఎదగాలి

ఓట్లు వేయటమే కాదు
అధికార పీఠం మనది కావాలి

బానిస సంకెళ్లు తెంచుకోండి
పోరాట పటిమ పెంచుకోండి

అణగారిన ప్రజలంతా
ఒక్కటై ఉద్యమం నడపండి

మనం ఎవరికీ తక్కువ కాదు
మనం దేనిలో తక్కువ కాదు

వివాదాలు విసిరి కొట్టండి
మీరు సంఘటితమైకదలండి

మనల మనం రక్షించుకుంటూ
ఉద్యమాలకు ఊపిరవుదాం

చట్టాలు. తెలుసుకోండి

న్యాయమూర్తులుగా ఎదగండి

మన మధ్య గొడవలు వద్దు
ముందుకు సాగటమే ముద్దు!

కుల మతాలు ప్రక్కకు నెట్టండి
సమస్యలపైపోరుచేద్దాం రండి

మైనార్టీలంతా కలిసి ఉంటే
రాజ్యాధికారం మనదే

ప్రలోభాలకు లొంగకండి
పోరాటాలకు పదును పెట్టండి

అంతిమ విజయం మనదే
రాజ్యాధికారము మనదే
.........................................

రచన సొపాటి ప్రభాకర్
బ్రాహ్మణ కోడూరు గ్రామం
సాహితీ రత్న, తెలుగుతేజం
నంది అవార్డుల గ్రహీత

.........................................
పోరాడితే పోయేదేమీ లేదు
ఒక్క బానిస సంకెళ్లు తప్ప
...........................

## చట్టం సాహితీ లోకం
95814 19999

### జన్మదిన శుభాకాంక్షలు

సాకి::
ముద్దుల చైతన్యకు
మురిపాల జయంతి
దొడ్డపెరిమ లాప్యాయత
దీవెన లాశీస్సులు
అప్పలవ్వ లాతాతల
పూలతూర తొలుకులు

పల్లవి::
ఎదగాలి ఎదగాలి
ఎవరెస్టు శిఖరమోలె
ఎదిగొదిగిన నీడలో
ఇలాతలము నిలవాలి

చరణం -1::
అమ్మపురిటి నొప్పులు
అందలమెక్కిన నినుగని
నిమ్మలంగ మురవాలి
నినుపొగడగ చూడాలి
సమాజ భవనానికి
స్తంభమీవు కావాలి
చెమర్చిన నీలికళ్ళ
మెరుపులు పూయించాలి
పదిమంది నోళ్ళనాని
భావికిరణ మవ్వాలి
ఒక అమ్మపట్టుదలకు
ఓనమాలు దిద్దాలి
ఒక నోబెల్ బహుమతితో
ఒకచరిత్ర వ్రాయాలి
ఇంటికీర్తి మింటికెగసి
నల్వురి బాటవ్వాలి

చరణం -2::
లోకానికి స్వాగతమిడ
సాకెను నీ అమ్మమ్మ
శోకానికి తావీయక
లోకానికి వెరువక
తండ్రి మాట జవదాటక
తల్లిప్రేమ లవ్వతాత
కలలకు రెక్కలనీయ
కలకాలము వెలగాలి
తరుణమం దరుణిబోలి
మామపేక్ష తీర్చాలి
ఆయింట ఈయింట
అరుసము పూయించాలి
శతమానం భవతీయని
స్వజనతతి అలరాలి
తలలోని నాలుకవై
నేలఋణం తీర్చాలి

రచన::డాబ్బికార్ శంకర్ జీ
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956



## చట్టం సాహితీ లోకం
95814 19999

### మాయా మందిరం ( ప్రపంచం )




చూపులకు కనిపించే...
ఓ సజీవచిత్రం ఈ ప్రపంచం!
జీవులను నడిపించే...
పాంచ భౌతికతత్వం దాని సత్వం!

చర్మ చక్షువులకు గోచరం
ఈ సకల చరాచర జగద్రూపం!
జననమరణాల మయం
జీవుల అస్థిరత్వం దాని తత్వం!

మనసుకు రంగులు అద్దే
దృశ్యాలు ఈ లోకాన అనంతం!
మనిషిని మాయలో నడిపే
జగన్నాటకమే దాని సూత్రం!

కోట్ల జీవరాశులు వచ్చిపోయే
చైతన్యపు నిత్యప్రవాహ స్పందన!
నిజాన్ని వెతికే యాత్రే జీవితం
మాయను గ్రహించడమే సాధన!

మాయలో పడి మోసపోతారు
సకల జీవరాశులు అనునిత్యం!
మాయ తొలగించుకుంటే...
స్వస్వరూప సందర్శనం సత్యం!

ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ



## చట్టం సాహితీ లోకం
95814 19999

### "పెద్దల మాట పెరుగన్నం మూట ":



పెద్దల మాట విలువల పూతోట.
అమృతపుగుళిక పెరుగన్నంమూట
సద్దన్నమే అవనిలో అమృతంప్రతి చోట
చలువనుకలిగించి మదిన సంతసమందించు.

ఆరోగ్య వర ప్రసాదిని గా శరీర పుష్టిని కలిగించు
రక్తవృద్ధి, శారీరక పరిపుష్టిని కలిగించు
పెరుగన్నమే సర్వ రోగ నివారినని గమనించు
పెరుగన్నం మానసిక,శారీరక బలమునుకల్గించు

శరీరానఅతిఉష్ణ తాపము నది తగ్గించు
అనాదిగా ప్రకృతి వరప్రసాదిని చద్దన్నం.
తననెచ్చెలులతో ఆటపాటలలోఅలసె ఆనాడు
గోప బాలకుల తోడ బాలకృష్ణుడు సైతం ఆరగించె చూడు

పుల్లటి పెరుగున మైత్రీ బాక్టీరియా సంవృద్ధిగా నుండును
పెరుగన్నం శారీరక రక్షణ వ్యవస్థను కాపాడును.
వాసికలసకల సుగుణాల రాశి కదా పెరుగన్నం.
పెద్దలమాటలు విలువల అనుభవాల మూటలు.

అనుభవాల సారాలతో మానసిక వికాస బాటలు
పెద్దల సాంగత్యంనేర్పును ఎన్నో నిజ జీవితపాఠాలు
ఆలకించి ఆచరించిన వారికవే ప్రగతికి పూబాటలు మనో వికాస కేంద్రాలుమన పెద్దల మాటలు
పెద్దల మాటే పెరుగన్నం మూట

పెరుగన్నం శారీరక మనో వికాసానికి తోడైతే
పెద్దల మాటలు మనో వికాసానికి మూలం
ఆత్మ బలంకు ఆనవాలమైనబహుముఖవిలువలు
ప్రజ్ఞా వంతులు కాగలరు నేటి బాలలు.
అది ముందు తరాలవారిని నడిపించు విజ్ఞాన నావ
అందుకే అయినది పెద్దల మాట పెరుగన్నం మూట.

డాక్టర్.కవికోకిల కొరారి వెంకటరత్నం.
విశ్రాంతఉపాధ్యాయులు. కవి, రచయిత.
వి కోట. చిత్తూరు జిల్లా.
-------------

## చట్టం సాహితీ లోకం
95814 19999

### ప్రకృతిని శాసిస్తున్న గ్లోబల్ వార్మింగ్ నిరాశ్రయులుగా,వలస బాటలో ద్వీపాలు



-భూమి ఉష్ణోగ్రతలో, దీర్ఘ కాలిక పెరుగుదల,సీతోష్ణస్థితిలో మార్పులను గ్లోబల్ వార్మింగ్ అనవచ్చు,
-ఉష్ణోగ్రత కొలమానం ద్వారా,భూమి వే డక్కడం, దీన్ని ప్రతికూల ప్రభావం నమోదు, పరిశీలన, విశ్లేషణ పరిష్కార మార్గాలు,
-అవపాతంలో వర్షం, మంచు, కురవడంను గమనింపు,
-కార్బోన్డాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి గ్రీన్హౌస్ వాయువుల ఉద్గారమే,
-పదార్థం, శక్తి వాయువులు ఒక మూల నుండి వేగంగా,వేరే మూలకు ప్రవహించే విధానం,
-హరిత, గృహ వాయువులు,శిలాజ ఇంధనాలు మండుట ప్రభావిత అంశాలు,
-ఉక్కు, సిమెంట్, ప్లాస్టిక్స్ లాంటి పదార్థాల ఉత్పత్తి లో,మానవ ఉద్గారాలు విడుదలతో వాతావరణంలో మార్పులు,
-పారిశ్రామిక,యాంత్రిక, ఆధునిక, సాంకేతిక, బలహీన ,స్వయంచలితపరిశ్రమల్లో, పొగగొట్టం క్రమబద్ధీకరణలో లోపాలు,
-పారిశ్రామిక ఎస్టేట్ లేదా ట్రేడింగ్ ఎస్టేట్ పెద్దవిగా, విస్తృతంగా ఉండటం,
-యాజమాన్య,అంతర్గత దహన యంత్రాల నుండి నియంత్రిత ఉద్గారాలు వెలువడటం,
-అధిక విష పూరిత పదార్థాల నుండి, ఉత్ప్రేరకం అరిగిపోవటం వలన,
-డీసెల్ ఇంజన్లో, టైర్లు, బ్రేక్స్ అరిగిపోవటం వలన వెలువడే ఉద్గారాలు,
-బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలు, అధిక బరువు, అధిక వీల్ టార్క్ గ్రేడియంట్ వలన ఉద్గారాలు,
మహాసముద్రాల ఆమ్లీకరణ, శాశ్వత మంచు,అడవి మంటలు వలన అసాధారణ, శీతోష్ణస్థితి మార్పులు,
-దిగుబడి,ఆహార భద్రత, కరువు పై ప్రతికూల ప్రభావం,
-జాతులు, జీవులు అంతరించి పోవడం,లేదా వలస పోవడం,
-ఉద్గారాల తగ్గింపు,శీతోష్ణస్థితి క్రమబద్ధీకరణ అవసరం,
-శీతోష్ణస్థితి వ్యవస్థలో ప్రమాదకర మానవజాతి జోక్యాన్ని నిరోధించాలి,
-ఉద్గారాల తగ్గింపు ప్రదేశాల దేశ వాగ్దానాలు భవిష్యత్తులో పెరిగే తాపాన్ని తగ్గించలేవు,
-గ్రీన్హౌస్ వాయువులు,భూ వినియోగంలో మార్పు, ఏరోసెల్స్,మసి,వత్తిళ్లసూర్యుని స్వల్ప కాలిక ప్రభావం తగ్గించాలి,
-జీవావరణం,మానవులు,ఆహారం,నీరు, ఆరోగ్యం, భద్రత,జీవనోపాధి, మౌలిక సదుపాయాలు పై ప్రభావంను ప్రభుత్వం తగ్గించే ఏర్పాటు, విధానం అమలు చేయడం అవసరం
-అనుకూలీకరణ,ఆధునికీకరణ, యాంత్రికీకరణ తగ్గించాలి,
-శాస్త్రీయ చర్చ,ప్రజాభిప్రాయ వివాదం, నిరసనజ్వాలలు, వ్యాజ్యాలు పరిగణన లోనికి తీసుకోవాలి,
-పర్యావరణ,పారిశ్రామిక శాఖ సంయుక్తంగా,సంరక్షణతో మానవాళికి తోడ్పడాలి,
-ప్రకృతిని ఆశించే గ్లోబల్ వార్మింగ్ పై ఉక్కుపాదం మనిషి ప్రయత్నంగా చెయ్యాలి, ద్వీపాలు, పల్లపు ప్రాంతవాసులు లాంటి మాల్దీవులు, తువాలు లాంటి దేశాల ఉనికికి ప్రమాదం లేకుండా,నిరాశ్రయులుగా,వలస పోకుండా ప్రభుత్వం,భూగర్భశాస్త్రవేత్తలు విధాన రూప కల్పన,పరిశోధనలు చెయ్యాలి..

-చందు ఆంజనేయులు
విశ్రాంత ప్రాచార్యులు
సామాజిక విశ్లేషకులు,
-------

## చట్టం సాహితీ లోకం
95814 19999

### కన్నీటి వర్షం



ఆకాశం మేఘమై గర్జించిన వేళ..
నా కనుపాపలు మౌనంగా రోదించిన వేళ..
కురిసే ప్రతి చినుకు ఒక జ్ఞాపకం,
రాలే ప్రతి భాష్పం ఒక తీరని వేదన.

వర్షపు జల్లుల్లో కన్నీళ్లు దాచుకోవచ్చు,
కానీ మనసులోని గాయాన్ని ఏ వాన కడగగలదు?
మబ్బులు విడిపోతే ఆకాశం నిర్మలం,
మరి ఈ కన్నీటి వర్షం ఆగితేనే కదా హృదయానికి ప్రశాంతత.

కాలం వ్రాసే కావ్యంలో ఇదొక తడిసిన పుట,
కడలి అలల సడిలో వినిపించని మూగ పాట.
నిశ్శబ్ద రాత్రుల్లో ఈ వాన మరీ ఎక్కువ,
ఒంటరితనపు రాత్రుల్లో కన్నీటిదే పైచేయి.

కన్నీరు కార్చడం మన బలహీనత కానే కాదు,
అది భారమైన గుండెను తేలికపరిచే ఓ ఆయుధం.
మట్టిని తడిపితేనే కదా మొక్క మొలిచేది,
కన్నీరు చిందిస్తేనే కదా మనిషి రాటు తేలేది.

ఆగిపోని ఈ వర్షం ఎన్నాళ్ళో తెలియదు,
చిరునవ్వుల సూరీడు మళ్ళీ ఎప్పుడు వస్తాడో తెలియదు.
అయినా వేచి చూడాలి ఆ రేపటి వెలుగు కోసం,
ఈ కన్నీటి వర్షం కురిసేది కొత్త చిగురు కోసమేనేమోగా!

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఉచిత పథకాలు

జనాకర్షణ పథకాలతో గాలం
ఓటర్లకు వేస్తున్నారు వేలం
బెదిరింపులు వ్యక్తి గత విమర్శలు కుటుంబంలో
కలతలు దాడులు దౌర్జన్యాలు గెలవడానికి
ఎత్తులు పై ఎత్తుల
ఓడిపోగానే ప్రజలపైననే నిందలు ఆరోపణలు
ఏట కోటి ఉద్యోగాలు
మహిళలకు నెలకు మూడు వేలు, ఐదు వేలు
మహిళలకు తక్కువ శాతం వడ్డీలు
నిరుద్యోగ భృతి
వృద్ధులకు పెంచను పెంపు
తాహతాకు మించి హామీలు
గెలవడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు ఉచిత
హామీలతో మేనిఫెస్టోలు
గెలిచిన తర్వాత తిప్పలు
చేస్తున్నారు అప్పులు
కుల మత వర్గ వర్ణ భాష ప్రాంత అన్ని
నాయకుల ఆయుధాలు
ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు లేదు దిక్కు
మేధావులు విద్యావంతులు సమాజ సేవకుడు
వేయాలి ఓట్లు
ఓటు పేద బడుగు బలహీన వర్గాల హక్కు
ప్రజల సమస్యల సాధనకు దిక్కు
ఓటే ఆయుధం
ఓటే బ్రహ్మాస్త్రం
ఓటే దివ్యౌషధం
ఓటే అందరికీ కల్పిస్తుంది అవకాశం


డాక్టర్.ఎస్. విజయ భాస్కర్.,
సైదాబాద్, హైదరాబాద్



# చట్టం సాహితీ లోకం

95814 19999

## ఎర్ర శిల్పి :



పైకి కరుడుగట్టిన
భౌతిక రూపం,
మాసిన గడ్డం కానీ
హృదయమంతా
సమానత్వపు
విలువల దేవాలయం
కార్మికుల ప్రయోజనాలే
ఎజెండాలుగా
కమ్యూనిస్టు మేనిఫెస్టో
దాస్ క్యాపిటల్
సోషలిస్టుబావాజాల
ప్రపంచపు ఎవరెస్ట్ శిఖరం
"కార్లుమార్ఛ్ "
కమ్యూనిజం పరిమిళాలు
ఈ ప్రపంచం పై చల్లి
ఎర్రని మేఘమై
స్వేచ్ఛ సమానత్వపు
వర్షాలుగా
"కార్మికుల ఇండ్లపై "
కురిసిన వర్షం
కార్ల్ మార్ఛ్
చరిత్రకు పెట్టుబడి గ్రంథమిచ్చి
పిత్రు ఆర్జిత
పెట్టుబడిదారీవ్యవస్థను...
ప్యాట్రీమోనియల్
క్యాపిటలిజంను...
లిటరలుగా స్ట్రైక్ చేస్తూ ...
కమ్యూనిస్టు తత్వవేత్తగా
చారిత్రక భౌతికవాదసిద్ధాంతకర్తగా
ఆర్థికవేత్తగా ,తొలిసోషలిస్టుగా ,,
"ఎర్రశిల్పిగా
కార్మిక శిల్పిగా
శ్రమ దోపిడి పై
శంఖారావం పూరించి"
చరిత్రకెక్కిన కార్ల్ మార్ఛ్
పెట్టుబడిదారీ వ్యవస్థను
నిరసించిన తొలి కార్మికుడు
శ్రమ దోపిడిని పసిగట్టిన
మొదటి దైవం
కార్మిక లోక రచనల కోసం
తన పిల్లల్ని కోల్పోయిన
ఉదారవాది..
న్యాయకోవిదుడు
కార్ల్ మార్ఛ్
కార్మిక శ్రామిక సౌందర్యం కోసం
తన జీవన సౌందర్యమునే
ధారబోసిన ధీరదత్తుడు...
పెత్తనందారివ్యవస్థ
కుష్టును
కడిగేందుకు
తాన్నెన్నో సార్లు
దేశబహిష్కృతుడైన
కార్మిక బాంధవుడు
కమ్యూనిస్టు మేనిఫెస్టో
రాసిన పిల్లలకుపాల
ప్యాకెట్లుకోనలేని దుస్థితి....
దాస్ క్యాపిటల్ రచించిన
షిగర్లు కోన లేని పరిస్థితి...
అయినా
తాత్వం తప్పని
కార్ల్ మార్ఛ్...
ఎప్పటికీ
"శ్రమజీవులా!
శ్రామిక జీవులా!
కార్మికుల
పాలిట దైవం..
పెట్టుబడిదార్ల,
పెత్తనం దార్ల,
పారిశ్రామికవేత్తల,
గుండెల్లో" ఎర్రని స్వప్నం"
ప్రపంచ పురోగతిని
తన భావాజాలంతో
నిర్మించిన కార్ల్ మార్ఛ్
మార్ఛ్ ఎంగిల్స్
స్నేహబంధం
కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో
దాస్ క్యాపిటల్లాబంధం
మానవజాతికే ఆదర్శం
కార్లుమార్ఛ్ సిద్ధాంతాలు
ఈ ఆధునిక ప్రపంచానికి
వెలుగు రేఖలు...
బానిస సంకెళ్లు తెంచే
సుత్తి కొడవళ్ళు
నిన్న కార్లు మార్ఛ్
జన్మదిన సందర్భంగా..

డాక్టర్,కందుల సుధాకర్
తెలంగాణ కేసరి,
సోషల్ రిఫార్మర్,సేవారత్న
స్వర్ణ నంది అవార్డు గ్రహీత
మానవ విలువల
సందేశకుడు
ఖమ్మం జిల్లా
9390708322.

## ఫౌజీ షూటింగ్ యూనిట్ కారుకు ప్రమాదం

### ప్రమాదంలో ఒకరు మృతి...పలువురికి గాయాలు

ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఫౌజీ' మూవీ షూటింగ్ కి వెళుతున్న వాహనానికి ప్రమాదం జరగడంతో విషాదం చోటు చేసుకుంది. సినిమా షూటింగ్‌లో భాగంగా ప్రొడక్షన్ యూనిట్ సభ్యులు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురవడంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. యూనిట్ సభ్యులు షూటింగ్ కోసం బయలుదేరగా, ఆ కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో 'ఫౌజీ' చిత్ర యూనిట్‌లో తీవ్ర ఆందోళన నెలకొంది. చిత్రబృందం సభ్యులు గాయపడిన వారి ఆరోగ్యంపై ఆరా తీస్తూ, అవసరమైన సహాయం అందించేందుకు ముందుకొస్తున్నారు. ప్రమాదంలో ఒకరి మృతి చెందడం సినిమా యూనిట్‌ను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇక ఈ చిత్రాన్ని 'సీతారామం'తో గుర్తింపు పొందిన దర్శకుడు హను రాఘవపూడి రూపొందిస్తున్నారు. ప్రేమ, దేశభక్తి, యాక్షన్ మేళవింపుతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ అంచనాలను సొంతం చేసుకుంది.




# విజయ్ విజయంతో మారిన సీన్

### జననాయగన్ విడుదలకు క్లీయర్ కానున్న లైన్

తమిళ స్టార్ హీరో జోసెఫ్ విజయ్ సినీ ప్రయాణంలో అత్యంత కీలకంగా నిలిచిన చిత్రం 'జన నాయగన్' ఇప్పుడు ఇండియన్ సినిమా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను తన ఆఖరి చిత్రంగా ప్రకటించిన విజయ్, ఇకపై పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఏర్పడింది. ప్రతిభావంతుడైన దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రం అసలు ఎన్నికలకు ముందు విడుదల కావాల్సి ఉంది. అయితే పలు కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. నిర్మాణంలో ఆలస్యం, రాజకీయ పరిస్థితులు, అలాగే అనుకోని అడ్డంకులు 'జన నాయగన్' ప్రయాణాన్ని కష్టతరం చేశాయి. ఇంతేకాకుండా, ఈ చిత్రానికి సంబంధించిన ఓటీటీ డీల్ కూడా మధ్యలో నిలిచిపోయినట్లు ప్రచారం జరిగింది. అదే సమయంలో సినిమాపై ఉన్న హైప్ కూడా కొంత వరకు తగ్గిందనే అభిప్రాయాలు వినిపించాయి. ఈ పరిణామాలన్నీ కలిసి సినిమా ప్రభావం తగ్గిపోయిందనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే తాజా రాజకీయ పరిణామాలు 'జన నాయగన్'కు పూర్తిగా కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని పార్టీ ఘనవిజయం సాధించడంతో ఆయన అభిమానుల్లో అపారమైన ఉత్సాహం కనిపిస్తోంది. ఒక హీరోగా మాత్రమే కాకుండా, నాయకుడిగా కూడా విజయ్‌పై ఉన్న విశ్వాసం ఇప్పుడు మరింత బలపడింది. ఇప్పటికే గతంలో 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' వంటి భారీ ప్రాజెక్ట్‌తో విజయ్ తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపించారు. భారీ బడ్జెట్, భారీ అంచనాల మధ్య వచ్చిన ఆ సినిమా కూడా అనుమానాలను చెరిపేసి మంచి వసూళ్లు సాధించింది. ఇప్పుడు అదే స్థాయిలో, అంతకంటే ఎక్కువగా 'జన నాయగన్'పై అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా, ఒక నటుడు ముఖ్యమంత్రిగా మారిన తర్వాత విడుదలవుతున్న అతని ఆఖరి సినిమా కావడం ఈ చిత్రానికి అదనపు క్రేజ్ తీసుకొచ్చింది. అభిమానులు ఈ సినిమాను కేవలం సినిమాగా కాకుండా, ఒక భావోద్వేగంగా చూస్తున్నారు. తమ హీరో రాజకీయాల్లో విజయం సాధించిన ఆనందంలో, ఈ సినిమాకు అపారమైన ఓపెనింగ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. బాక్సాఫీస్ ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'జన నాయగన్' ఓపెనింగ్స్ కోలీవుడ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా రికార్డులు బద్దలు కొట్టే అవకాశముంది. మొదటి రోజు వసూళ్లు ఊహించలేనంత స్థాయిలో ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఒకవేళ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే, వసూళ్లు ఎక్కడ ఆగుతాయో అంచనా వేయడం కూడా కష్టమవుతుంది.






# విశ్వంభర బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ హరిగౌరవకు అప్పగించిన చిత్రబృందం

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా సోషియో-ఫాంటసీ చిత్రం విశ్వంభరపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న చిరంజీవి, ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'బింబిసార'తో సక్సెస్ అందుకున్న దర్శకుడు మల్లిడి వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. పురాణాల నేపథ్యంలో 14 లోకాల కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా నిలవనుందని చిత్రబృందం చెబుతోంది. లోకాలను కాపాడే రక్షకుడిగా చిరంజీవి వింటేజ్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష కృష్ణన్ నటిస్తోంది. దాదాపు దశాబ్దం తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం విశేషం. అలాగే ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జూలై 10న ఈ చిత్రం విడుదలయ్యే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో ఆసక్తికర మార్పు చోటుచేసుకుంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం, నేపథ్య సంగీతం బాధ్యతలను యువ సంగీత దర్శకుడు హరి గౌరకు అప్పగించినట్లు తెలుస్తోంది. పాటల కంపోజిషన్‌ను కీరవాణి చూసుకుంటుండగా, భారీ యాక్షన్ సన్నివేశాలు, ఫాంటసీ ఎలిమెంట్స్‌కు పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించే బాధ్యతను హరి గౌర తీసుకున్నారని సమాచారం. ఇప్పటికే ఆయన తన పనిని ప్రారంభించారని సినీ వర్గాలు చెబుతున్నాయి. హరి గౌర గతంలో చేసిన ప్రాజెక్టులు ఆయన ప్రతిభను నిరూపించాయి. ముఖ్యంగా హనుమాన్ చిత్రానికి అందించిన సంగీతం మంచి ప్రశంసలు అందుకుంది. అలాగే 'మిరాయ్' వంటి సినిమాలకు ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. మెలోడీస్‌తో పాటు గూస్‌బమ్స్ తెప్పించే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఇవ్వడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో 'విశ్వంభర'లో హరి గౌర ఎంట్రీ సినిమాకు మరో ప్లస్ పాయింట్‌గా మారనుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. భారీ విజువల్స్‌తో వస్తున్న ఈ చిత్రానికి ఆయన ఇచ్చే నేపథ్య సంగీతం ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.









# సుకుమార్‌తో రామ్‌చరణ్ తదుపరి చిత్రం

### జూలైలో పట్టాలకెక్కేంద అవకాశం

కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాని ఇప్పటికే పూర్తి చేశారు. ఇది జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఇప్పుడు అందరి చూపు ఆయన తదుపరి చిత్రంపై పడింది. 'ఆర్‌సీ17' వర్కింగ్ టైటిల్‌తో సెట్స్‌పైకి వెళ్లనున్న ఆ సినిమాకి సుకుమార్ దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ఓ కొలిక్కి వచ్చాయని.. సుకుమార్ దీనికి తుది మెరుగులు దిద్దడంలో తలమునకలై ఉన్నారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించి ఓ ఆసక్తికర కబురు బయటకొచ్చింది. ఈ కొత్త చిత్రాన్ని జులైలో పట్టాలెక్కిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మైత్రీకి చెందిన నిర్మాతల్లో ఒకరైన చెర్రీ వెల్లడించారు. 'రంగస్థలం' విజయం తర్వాత చరణ్ - సుక్కు కలయికలో రానున్న రెండో చిత్రం కావడంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. దీనికి తగ్గట్లుగానే ఈసారి సుకుమార్ తనదైన శైలిలో మరో శక్తిమంతమైన మాస్ యాక్షన్ కథను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.



# చట్టం స్పోర్ట్స్



# ఢిల్లీ మ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!

ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు ఒక బ్యాడ్ న్యూస్. టీమ్ స్టార్ ప్లేయర్, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఇంకా పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదు. మంగళవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగబోయే మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయాన్ని సిఎస్‌కే బౌలింగ్ కన్సల్టెంట్ ఎరిక్ సైమన్స్ ప్రీ-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అధికారికంగా వెల్లడించాడు. ధోనీ కాఫ్ ఇంజూరీ నుంచి కోలుకుంటున్నాడని, అయితే ప్రస్తుతానికి అతను టీమ్‌తో కలిసి ఢిల్లీకి ప్రయాణించలేదని సైమన్స్ క్లారిటీ ఇచ్చాడు. ధోనీ ఎప్పుడు ఆడతాడు అనే విషయంపై అడిగిన ప్రశ్నకు సైమన్స్ ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు. ధోనీ అప్‌డేట్ ఇవ్వడం తన స్థాయికి మించిన విషయమని, అతను ప్రస్తుతం తమతో లేడు కానీ క్రమంగా కోలుకుంటున్నాడని తెలిపాడు. ఎప్పుడు సిద్ధంగా ఉండాలో అతనికి బాగా తెలుసని, సిద్ధంగా ఉన్నప్పుడు ఖచ్చితంగా బరిలోకి దిగుతాడని సైమన్స్ పేర్కొన్నాడు. ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గతేడాది మే 25న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత అతను మళ్ళీ ఐపీఎల్ గ్రౌండ్ లో కనిపించలేదు. ధోనీ రాక కోసం కోట్లాది మంది ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అతను గ్రౌండ్ లోకి అడుగుపెడితే ఆ జోష్ వేరే లెవల్ లో ఉంటుంది. ఢిల్లీతో జరిగే ఈ మ్యాచ్ సిఎస్‌కే కి చాలా కీలకం కానుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సిఎస్‌కే ఆరో స్థానంలో ఉంది. ఆడిన తొమ్మిది మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలు మాత్రమే అందుకుంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన మ్యాచుల్లో కనీసం నాలుగు విజయాలు సాధించాల్సి ఉంటుంది. ఇలాంటి టఫ్ సిట్యువేషన్ లో ధోనీ లేకపోవడం జట్టుకు ఒక లోటు అని చెప్పాలి. అయితే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మళ్ళీ ఫామ్‌లోకి రావడం టీమ్ కు పెద్ద రిలీఫ్ ఇచ్చింది. గత రెండు మ్యాచుల్లో అతను 74, 67 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ముందుండి నడిపిస్తున్నాడు.కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ బ్యాటింగ్ స్టైల్ పై ఎరిక్ సైమన్స్ ప్రశంసల వర్షం కురిపించాడు. బ్యాటింగ్ మధ్య లో తాను చాలా ఏకాంతగా, తపస్సు చేసినట్లు ఆడతాడని, చాలా ప్రశాంతంగా కనిపిస్తూనే వికెట్లు కష్టంగా ఉన్నప్పుడు పోరాడుతాడని పేర్కొన్నాడు. మంచి వికెట్ల మీదే కాకుండా కష్టమైన పిచ్ లపై పరుగులు చేయడమే ఒక క్వాలిటీ బ్యాటర్ లక్షణమని, అతను కేవలం 22 బంతుల్లో 50 పరుగులు చేసినా సరే ఎవరూ నోటీస్ చేయలేనంత క్లీన్ గా అతని ఆట ఉంటుందని పేర్కొన్నాడు.. నాయకుడిగా అతనిపై తమకు ఎప్పుడూ నమ్మకం ఉందని, ఇప్పుడు రన్స్ కూడా రావడం చాలా సంతోషమని సైమన్స్ వివరించాడు.జట్టులో సంజు శాంసన్, ఉర్విల్ పటేల్, కార్తీక్ శర్మ వంటి వారు మంచి ఫామ్ లో ఉన్నప్పటికీ.. శివమ్ దూబే, డెవాల్డ్ బ్రెవిస్ ఇంకా ఆశించిన స్థాయిలో రాణించట్లేదు. దూబే ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 150 రన్స్ చేసి కాస్త తడబడుతున్నాడు. అలాగే సైడ్ స్ట్రెయిన్ కారణంగా కొన్ని మ్యాచులకు దూరమైన బ్రెవిస్, ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో కేవలం 64 పరుగులే చేశాడు. వీరిద్దరి గురించి సైమన్స్ మాట్లాడుతూ.. వాళ్లకు ఎటువంటి సమస్య లేదని, ఈ టోర్నీలో టాప్ ప్లేయర్లు కొన్నిసార్లు ఇబ్బంది పడటం సహజమని అన్నాడు. వారు చాలా ఎక్స్ పీరియన్స్ ఉన్న క్రికెటర్లని, వాళ్ల క్వాలిటీ ఏంటో తమకు తెలుసని, ఏ క్షణంలోనైనా వాళ్లు ఫామ్ లోకి వచ్చి మ్యాచ్ ను మలుపు తిప్పగలరని ధీమా వ్యక్తం చేశాడు.

# బుమ్రా వరుస వైఫల్యాలు



2026 ఐపీఎల్? సీజన్ ముంబయి ఇండియన్స్? స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు పెద్దగా కలిసి రావడం లేదు. ముప్పావు వంతు సీజన్? ముగిసినా ఇప్పటిదాకా అతడి నుంచి ఆశించిన రేంజ్ పర్ఫార్మెన్స్ రాలేదు. ప్రపంచంలోనే టాప్ క్లాస్ బౌలరైన బుమ్రా ఇలా వరుసగా విఫలమవుతుండడంపై అభిమానులు కూడా ఆందోళన చెందుతున్నారు. అసలు అతడికి ఏమైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఫిట్?నెస్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా ఇలా బౌలింగ్ చేయడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ దీనిపై స్పందించాడు. బుమ్రా ఈ సీజన్?లో విఫలమవుతుండానికి గల కారణాలు వెల్లడించాడు.బుమ్రా ప్రయత్నంలో ఎలాంటి లోపం లేదని గావస్కర్ అన్నాడు. అతడు ప్రతీ మ్యాచ్?లో ముందు వికెట్లు పడగొట్టడానికే కృషి చేస్తున్నాడని అన్నాడు. అయితే అతను మరీ ఎక్కువగా ప్రయత్నించడం వల్ల తన నేచురాలిటీని కోల్పోతున్నాడని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు తాజాగా ఐపీఎల్ ఓటీటీ పార్ట్?నర్? జియోస్టార్?లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. "బుమ్రా తన అత్యుత్తమ ప్రదర్శననే ఇస్తున్నాడు. కానీ, అతడు మరీ ఎక్కువ అదనపు ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. అతడు వికెట్లు తీసే అవకాశాలను సృష్టిస్తున్నాడు. కానీ అతడికి కలిసిరావట్లేదు. ముఖ్యంగా బుమ్రాలో బౌలింగ్ వేగం కూడా తగ్గింది. అతడు 'స్లో బాల్' కు స్పెషలిస్ట్. అయితే స్లో బంతులు సంధించనప్పుడు లెంగ్త్ కాస్త మరీ ముందుకు పడుతోంది. ఇదివరకు బుమ్రా లైన్ అండ్ లెంగ్త్ సరిగ్గా ఉండేది" "ఇప్పుడు బంతి లెగ్ స్టంప్ వైపునకు జరుగుతోంది. సాధారణంగా బుమ్రా నో బాల్ వేయడు. కానీ ఈ సీజన్‌లో అతను ఇప్పటికే దాదాపు ఏడు నో బాల్స్ వేశాడు. బుమ్రా చేస్తున్న ప్రయోగాలు అతని లయను దెబ్బతీస్తున్నాయి. దీంతో కీలక దశలో అతడు ప్రభావం చూపించలేకపోతున్నాడు. చిన్న విషయాలను కూడా మరీ సంక్లిష్టంగా మారుస్తున్నాడు. అదే అతడికి నష్టం కలిగిస్తోంది. అందుకే బుమ్రా మళ్లీ తన బేసిక్స్?కు తిరిగి వెళ్లాలి. కొత్త విషయాలను ప్రయత్నించడం అతని లయపై ప్రభావం చూపుతోంది. పైగా అదృష్టం కలిసిరావట్లేదు" అని గావస్కర్ అన్నాడు. బుమ్రాకు కొంత విశ్రాంతినివ్వాలని భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అన్నాడు. "బుమ్రా విషయంలో యాజమాన్యం ఆలోచించాలి. అతడు 100 శాతం శారీరకంగా ఫిట్?గా ఉన్నాడా? అని అతడితో కూర్చొని చర్చించాలి. ఒకవేళ ఫిట్?గా లేడని భావిస్తే 'ఒకట్రెండు మ్యాచ్?లు విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారా?' అని అడగాలి కూడా. శారీరకంగా, మానసికంగా తనను తానుగా కమ్?బ్యాక్ ఇవ్వడానికి బుమ్రా కొంతకాలం ఆటకు దూరంగా ఉంటే ప్రయోజనం కలుగవచ్చు" అని సంజయ్ బంగర్ పేర్కొన్నాడు. ప్రస్తుత సీజన్?లో బుమ్రా 10 మ్యాచ్‌ల్లో ఆడాడు. ఇందులో 37 ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా 8.89 ఎకానమీతో 329 పరుగులు ఇచ్చుకున్నాడు. కేవలం మూడే వికెట్లు పడగొట్టాడు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్?లోనూ నాలుగు ఓవర్లలో 45 పరుగులు ఇచ్చాడు. ఇందులో ఏకంగా మూడు వైడ్లు, మూడు నో బాల్స్ వేశాడు. ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు.

# 'చెన్నై' గూటికి ముంబై కెప్టెన్..?




చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఓటమి పాలైన తర్వాత, మైదానంలో ఒక ఆసక్తికర దృశ్యం కనిపించింది. సీఎస్‌కే సీఈఓ కాశీ విశ్వనాథన్, హార్దిక్ పాండ్యా చాలా సేపు సీరియస్‌గా చర్చించుకున్నారు. ముంబై ఇండియన్స్ ఈ సీజన్ (2026)లో ఆడిన 9 మ్యాచ్‌ల్లో 7 ఓడిపోయి పీకల్లోతు కష్టాల్లో ఉంది. ఇలాంటి సమయంలో ప్రత్యర్థి జట్టు బాస్‌తో హార్దిక్ చర్చలు జరపడం ట్రేడింగ్ రూమర్లకు ఆజ్యం పోసింది. గతంలో సంజూ శామ్సన్ కూడా ఇలాగే కాశీ విశ్వనాథన్‌తో మాట్లాడటం, ఆ తర్వాత ఆయన సీఎస్‌కేలోకి రావడం గమనార్హం. రోహిత్ శర్మను తప్పించి హార్దిక్‌కు కెప్టెన్సీ ఇవ్వడంపై ముంబై అభిమానులు ఇప్పటికే తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీనికి తోడు జట్టు వరుస వైఫల్యాలు హార్దిక్‌ను మరింత ఇరకాటంలో పడేశాయి. ప్రముఖ వ్యాఖ్యాత సైమన్ డౌల్ సైతం హార్దిక్‌ను ముంబై వదిలేయడమే మంచిదని అభిప్రాయపడ్డారు. వరుసగా రెండు సీజన్లలో జట్టు విఫలమయ్యాక, కెప్టెన్సీ నుంచి తప్పించి అతడిని జట్టులో ఉంచడం హార్దిక్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుందని డౌల్ పేర్కొన్నారు. ఒకవేళ ఐపీఎల్ 2027 వేలానికి ముందే హార్దిక్ పాండ్యాను సీఎస్‌కే ట్రేడ్ చేసుకోవాలనుకుంటే, కింది మూడు అవకాశాలు ఉండే ఛాన్స్ ఉంది:హార్దిక్, శివమ్ దూబే ఇద్దరూ టీమ్ ఇండియాలో కీలక ఆల్‌రౌండర్లు. అయితే దూబే గత రెండు సీజన్లుగా ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. ముంబైకి చెందిన దూబేను ముంబై ఇండియన్స్‌కు ఇచ్చి, హార్దిక్‌ను చెన్నై తీసుకోవచ్చు. అయితే వీరిద్దరి ధరల మధ్య వ్యత్యాసం ఉన్నందున, అదనంగా నాథన్ ఎల్లిస్ వంటి ఆటగాడిని కూడా ముంబైకి ఇచ్చే అవకాశం ఉంది.సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్రకు చెందిన ఆటగాడు. ముంబై పరిస్థితులపై అతనికి పూర్తి అవగాహన ఉంది. ఒకవేళ నాయకత్వ మార్పు కోరుకుంటే, హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా తీసుకుని గైక్వాడ్‌ను ముంబైకి పంపే సాహసం సీఎస్‌కే చేయవచ్చు. గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబైకి హార్దిక్ వచ్చినట్లుగానే, ఎలాంటి ఆటగాళ్లను మార్చుకోకుండా కేవలం నగదు రూపంలో కూడా ఈ ఒప్పందం జరగవచ్చు. దీనికోసం ముంబై తన భారీ ధర కలిగిన ఆటగాళ్లను వదిలించుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి ఇవన్నీ కేవలం సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలే. అటు ముంబై ఇండియన్స్ కానీ, ఇటు సీఎస్‌కే కానీ దీనిపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. హార్దిక్ పాండ్యా, కాశీ విశ్వనాథన్ మధ్య జరిగిన సంభాషణ కేవలం మర్యాదపూర్వకమైనది కూడా కావచ్చు. కానీ ఐపీఎల్ చరిత్రలో ఇలాంటి చిన్న చర్చలే పెద్ద మార్పులకు దారితీశాయి.

# ర్యాంకింగ్స్‌లో ఆధిపత్యాన్ని చాటుకున్న భారత జట్టు



ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 ఇంటర్నేషనల్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మంగళవారం ప్రకటించిన తాజా జాబితా ప్రకారం.. టీమిండియా ప్రపంచ నంబర్-1 స్థానాన్ని పదిలపరుచుకుంది. ఈ ఏడాది మార్చిలో శ్రీలంకతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత్.. ఆ ఘనతతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకుంది. వరుసగా రెండోసారి ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించిన టీమిండియా.. ప్రస్తుతం 275 రేటింగ్ పాయింట్లతో నంబర్ 1గా కొనసాగుతోంది.ఈ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఇంగ్లాండ్ 262 పాయింట్లతో రెండో స్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా 258 పాయింట్లతో మూడో స్థానానికి చేరుకుంది. ఇంగ్లాండ్‌తో పోలిస్తే ఆస్ట్రేలియా పాయింట్ల తేడా చాలా తక్కువగా ఉండటం గమనార్హం. మే 2025 తర్వాత ఆడిన మ్యాచ్‌లకు 100 శాతం.. అంతకుముందు రెండేళ్ల మ్యాచ్‌లకు 50 శాతం వెయిటేజీ ఇచ్చి ఈ ర్యాంకింగ్స్‌ను నిర్ణయించినట్లు ఐసీసీ వెల్లడించింది. మొదటి ఏడు స్థానాల్లో ఎటువంటి మార్పులు లేవు. న్యూజిలాండ్ (4), దక్షిణాఫ్రికా (5), పాకిస్థాన్ (6), వెస్టిండీస్ (7) తమ స్థానాలను కాపాడుకున్నాయి. అయితే ఎనిమిదో స్థానం కోసం జరిగిన పోరులో బంగ్లాదేశ్ పైచేయి సాధించింది. శ్రీలంక 6 రేటింగ్ పాయింట్లను కోల్పోయి 9వ స్థానానికి పడిపోగా.. బంగ్లాదేశ్ (225 పాయింట్లు) ఓ మెట్టు పైకి ఎగబాకి 8వ స్థానాన్ని దక్కించుకుంది. అఫ్గానిస్థాన్ 220 పాయింట్లతో 10వ స్థానంలో ఉంది. మరోవైపు ఉత్తర అమెరికాలో క్రికెట్ ఎదుగుదలకు నిదర్శనంగా అమెరికా జట్టు ఏకంగా రెండు స్థానాలు ఎగబాకి 13వ స్థానానికి చేరుకుంది. నెదర్లాండ్స్, స్కాట్లాండ్ వంటి జట్లను వెనక్కి నెట్టి అమెరికా ఈ ఘనత సాధించడం విశేషం. చివరగా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో జట్ల సంఖ్య 102 నుంచి 98కి తగ్గింది. గత మూడేళ్లలో కనీసం ఎనిమిది టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని కారణంగా ఫిజీ, గాంబియా, గ్రీస్, ఇజ్రాయెల్ జట్లు ఈ జాబితా నుంచి తప్పుకున్నాయి. జింబాబ్వే (11), ఐర్లాండ్ (12) స్థానాల్లో ఉండగా, నేపాల్ (17), ఒమన్ (19) జట్లు ఒక్కో స్థానాన్ని మెరుగుపరుచుకున్నాయి. కెనడా జట్టు 20వ స్థానంలో నిలిచింది. టీమిండియా తన ఫామ్‌ను ఇలాగే కొనసాగిస్తే మరికొంత కాలం అగ్రస్థానంలో ఉండటం ఖాయంగా కనిపిస్తోంది.

..........

# రూ.27 కోట్లకు రిషభ్ పంత్‌కు సంబంధం లేదు

## లక్నో సూపర్ జెయింట్స్ హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్




ఐపీఎల్ 2026 సీజన్‌లో పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌కు ఆ జట్టు హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్ అండగా నిలిచాడు. అతని ప్రైజ్ ట్యాగ్‌తో ఆటను పోల్చడం సరికాదని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో రిషభ్ పంత్ 9 ఇన్నింగ్స్‌ల్లో 128.30 స్ట్రైక్‌రేట్‌తో 204 పరుగులు మాత్రమే చేశాడు. కెప్టెన్‌గానూ అతను రాణించలేకపోతున్నాడు. దాంతో లక్నో 9 మ్యాచ్‌ల్లో 7 పరాజయాలతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆల్‌టైమ్ రికార్డ్ ధర రూ.27 కోట్లతో లక్నోలోకి వచ్చిన రిషభ్ పంత్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించారు. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు తాజా సీజన్‌లోనూ పంత్ తీవ్రంగా నిరాశపర్చాడు. అటు కెప్టెన్సీతో పాటు ఇటు బ్యాటర్‌గా విఫలమయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంత్ 14 మ్యాచ్‌ల్లో 260 పరుగులే చేశాడు. ఈ క్రమంలోనే రిషభ్ పంత్‌ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు. జస్టిన్ లాంగర్ మాత్రం రిషభ్ పంత్ తమ కెప్టెన్‌గా కొనసాగుతాడని స్పష్టం చేశాడు. కెప్టెన్సీ అనేది చాలా కఠినమైదని, ఎంతో ఒత్తిడిని తట్టుకోవాల్సి ఉంటుందని లాంగర్ పేర్కొన్నాడు. 'నిజాయితీగా చెప్పాలంటే పంత్ ప్రదర్శనకు డబ్బుతో ఏ మాత్రం సంబంధం లేదని నా అభిప్రాయం. సారథ్యం అనేది ఒక కఠినమైన బాధ్యత. ఎంతో ఒత్తిడిని మోయాల్సి ఉంటుంది. ఆ విషయం పంత్‌కు బాగా తెలుసు. జట్టు కోసం అతను ఎంతో ఒత్తిడిని భరిస్తున్నాడు. మా అందరిలాగే 98 శాతం సమయం అతను చిరునవ్వుతోనే ఆ బాధ్యతను నిర్వర్తిస్తాడు. మిగిలిన 2 శాతం సమయం మాత్రం పరిస్థితి కాస్త కఠినంగా ఉంటుంది. అయినప్పటికీ పంత్ తన ప్రయత్నాన్ని కొనసాగిస్తూనే ఉన్నాడు. తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఈ సీజన్ ఆరంభంలోనే జట్టుకు విజయాన్ని అందించే ఒక అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతను నవ్వుతూ తనదైన శైలిలో దూకుడుగా ఆడినప్పుడు మాకు ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. ఆ స్థాయి ప్రదర్శనకు అతను ఎంతో దూరంలో లేడు. ఇటీవల ప్రాక్టీస్ మ్యాచ్‌లో 30 బంతుల్లోనే 95 పరుగులు చేశాడు. దీనిబట్టి పంత్ త్వరలోనే ఫామ్‌లోకి వస్తాడనే నమ్మకం ఉంది.'అని జస్టిన్ లాంగర్ చెప్పుకొచ్చాడు.

# కోలుకుంటున్న నితీష్ కుమార్ రెడ్డి

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఊరటనిచ్చే వచ్చింది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి గాయంపై జట్టు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరీ కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత మ్యాచ్‌లో అనారోగ్యం కారణంగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో ఆడని నితీష్, బుధవారం పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వెట్టోరీ వెల్లడించారు. "ఈ ఉదయం నేను నితీష్‌తో మాట్లాడాను, అతను ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నాడు. ఈరోజు ప్రాక్టీస్ సెషన్‌లో కూడా పాల్గొంటాడు. రేపటి మ్యాచ్‌లో అతను ఆడతాడనే నమ్ముతున్నాం" అని కోచ్ మీడియాకు వెల్లడించారు. నితీష్ కుమార్ రెడ్డి గైర్హాజరీలో కేకేఆర్‌తో జరిగిన గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ భారీ ఓటమిని చవిచూసింది. నితీష్ స్థానంలో జట్టులోకి వచ్చిన స్మరణ్ రవిచంద్రన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటుతున్న నితీష్ జట్టులో ఉండటం ఎంతో కీలకమని కోచ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గత అక్టోబర్‌లో తొడ గాయం, మెడ నొప్పితో బాధపడిన ఈ యువ ఆటగాడు, ఇప్పుడు కోలుకుని జట్టుకు బలాన్ని ఇస్తుండటం విశేషం. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. సన్‌రైజర్స్ 12 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు ప్లే-ఆఫ్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి అత్యంత కీలకం. ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ జట్టు, పంజాబ్‌ను ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలని పట్టుదలగా ఉంది. నితీష్ కుమార్ రెడ్డి తిరిగి రావడం ఆరెంజ్ ఆర్మీకి పెద్ద ప్లస్ పాయింట్ కానుంది.



Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999